ఆంధ్రా సేఫ్ కంపెనీ
నం. 1 విజయవాడ-1
పటాలు రోడ్ — బ్రాంచీలు — విజయవాడ-2
మెయిన్ రోడ్ • చీరాల
ఇనుప పెట్టెలు, ఉక్కుటేరువాలు, ఆఫీసు ఫర్నిచరు, మొదలగునవి... అనేక సంవత్సరములనుభవంతో తయారు చేసే ఇభ్రాలదును.
నేడే సంప్రదించండి!

ఆంధ్రపత్రిక

Regd. No. M 1118 — FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO — సంపుటం 50 : సంచిక 33 6

శుక్రవారం 13-3-1964 ★ THE ANDHRA PATRIKA - MADRAS — 6 పుటలు : 8 నయాపైసలు

కె. వీరోర్ గారి ఆయుర్వేద
మహాభృంగరాజ తైలము
వెంట్రుకలను రాలనీయదు
శిరస్సును చల్లగా నుంచును

జాయంట్ పట్టాలను విభజించాలని నిర్ణయం

జిల్లా పరిపాలనపద్దు ప్రతిపాదిస్తూ శాసనసభలో రెవిన్యూమంత్రి ప్రకటన

ప్రత్యేక యూనిట్లుగావుండే అవిభక్త కుటుంబాలుమినహాయింపు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైద్రాబాదు, మార్చి 12

ప్రత్యేక యూనిట్‌లుగావున్న అవిభాజ్య హిందూ కుటుంబాలు మినహా ఇకముందు జాయంటు పట్టాలన్నింటినీవిధిగా విడగొట్టించాలనుకుంటున్నట్లు రెవిన్యూ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి నేడు శాసనసభలో చెప్పారు. నబ్ డివిజన్ జరిగినంతవరకు ప్రత్యేకముగా విడిగా పట్టాలు ఇస్తారని అన్నారు.

భూమి నిబంధనలు, భూమి శిస్తు నిబంధనలు ప్రభుత్వము వారి పరిశీలనలో వున్నట్లు త్వరలోనే శాసనము తీసుకొని రాదలచినట్లు మంత్రి చెప్పారు.

గ్రామోద్యోగులకు సంబంధించిన సామాన్య ఫిర్యాదులను విని పరిష్కరించే నిమిత్తము డివిజనలు, జిల్లాస్థాయిలో స్థానిక రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు లేదా కలెక్టరు, స్థానిక గ్రామోద్యోగుల సంఘ ప్రతినిధులతో డిపార్టుమెంటల్ సిబ్బంది మండలిని ఏర్పాటుచేయదలచినట్లు కూడా రెవిన్యూ మంత్రి వెల్లడించారు. ఈ మండలి ఆరునెలలకు ఒక సారి లేదా సంవత్సరానికి మూడు సార్లు సమావేశము గావచ్చని అన్నారు.

లాండ్ రెవిన్యూక్రింద రు 93,97,000 జిల్లా పరిపాలన తదితరములు క్రింద రు 5,76,22,000 లు, జమీందార్ల కువరిహారము క్రింద రు 48,64,500 లకుమంజూరు కోరుతూ లాండ్‌రెవిన్యూ బడాయి రు 5 కోట్ల 86 లక్షల 60 వేల 914 లలో 1964 ఫిబ్రవరి 8 వరకు రు 1,53,65,712 వసూలు చేసినట్లు రు 4,32,95,202 లు మిగిలి వున్నట్లు చెప్పారు

జాయంటుపట్టాల విభజనగూర్చి మంత్రి ఇలా అన్నారు "రాష్ట్రంలోఅంతటా జాయంటు పట్టాలను విడగొట్టాలనే నిర్ణయానికి ప్రభుత్వము వచ్చింది ప్రభుత్వమునకు తెలిసినంతవరకు జాయంటు పట్టాలు 11 లక్షల వరకు వున్నాయి. ప్రస్తుతము బోర్డు స్టాండింగ్ ఆర్డర్లక్రింద జాయంటుపట్టాల విభజన నిర్బంధముగాదు. రైతుల కోరికపైన లేదా పర్యటనలో రెవిన్యూ ఉద్యోగుల దృష్టికివచ్చినప్పుడువిడగొట్టవచ్చు. రాష్ట్రం అంతటాతప్పనిసరిగాజాయంటుపట్టాలవిభజన కుసీ గాలకమిషన్ లాండ్‌కోడ్, లాండ్‌రెవిన్యూ కోడ్‌లలో ఏర్పాటుచేసింది. గనుక ఇకముందు ప్రత్యేక యూనిట్‌లుగావున్న అవిభాజ్య హిందూకుటుంబాలు మినహా జాయింటు పట్టాలు విధిగా విడగొట్టబడుతాయి. నబ్ డివిజన్ జరిగినంతవరకు విడిగా పట్టాలు జారీచేస్తారు. లాండ్‌కోడ్, లాండ్ రెవిన్యూ కోడ్‌లు పరిశీలనలో వున్నాయి. త్వరలోనే శాసనముతీసుకొని రాదలచాం"

ఇప్పుడు రైతులు రు 3 లు నబ్ డివిజన్ రుసుముచెల్లించవలసివుంది. నిర్బంధ విధానము అమల్లోకివచ్చిన తరువాతగూడా నిర్బంధముగా ఈరుసుము వసూలుచేయబడుతుంది."

ఆక్రమసాగుకు అవరోధము విధింపునిబంధనల మార్పుగూర్చి మంత్రి ఇలా చెప్పారు: "ఈ విషయం పునఃపరిశీలనకు వచ్చినప్పుడు అవరోధరుసుము మొత్తమును మామూలు నీటి తీరువాపై 20 రెట్లునుండి 10 రెట్లకు తగ్గించాలని, అప్పీలు అధికారులకు వారి విచక్షణ వినియోగించి రెండవదఫా, ఆ తరువాత జరిగే అక్రమసాగుకు మామూలు తీరువాకు అయిదురెట్ల వరకు రివిషన్ ఇచ్చే అధికారము ఇవ్వాలని నిశ్చయమైంది. నిబంధనలకు ముసాయిదా సవరణలు ప్రకటించబడినవి. లాంఛనాలు పూర్తి అయిన తరువాత అవి ఖరారు చేయబడుతాయి."

గ్రామోద్యోగులసమస్యగూర్చి ప్రస్తావించి రెవిన్యూమంత్రి ఇలాఅన్నారు. "వంశపారంపర్య హక్కును వదిలేసి గ్రామపరిపాలనకు ప్రత్యామ్నాయ వ్యవస్థను రూపొందించే నిమిత్తము ఏర్పాటు అయిన అన్నితన్ సంఘం సిఫార్సులు ప్రభుత్వమువారి గాఢపరిశీలనలో వున్నాయి.

గ్రామోద్యోగుల సమస్య

పునర్నిర్మాణమునకు లోబడి గ్రామోద్యోగులు, గ్రామనౌకర్లకు 1962 జనవరి 1 నుండి తాత్కాలిక సహాయం మంజూరు చేయబడిందని, సంవత్సరానికి రు 84 లక్షలు ప్రభుత్వానికి అదనముగా ఖర్చుకయ్యే పొకర్యాన్ని వారు పొందుతున్నారు. ఆంధ్రప్రాంతములో అమల్లోవున్న పారములు, కాగితాలు, వ్రాతపరికరాలు సరఫరాచేసే పద్ధతిని తెలంగాణా ప్రాంతానికి కూడా వర్తింపజేయబడింది; దస్తావేజులు వ్రాయడమువంటి ఉపవృత్తులను చేసుకొనుటకు గ్రామోద్యోగులకు అనుమతి ఇవ్వబడింది దస్తావేజులవ్రాత తమకు సంబంధించిన గ్రామాలకు పరిమితమైనా వుంటే రైతెన్సు రుసుము సగము తగ్గించబడుతుంది.

లాండ్ రెవిన్యూ

'లాండ్ రెవిన్యూగూర్చి రెవిన్యూమంత్రి ఇలా తెలియజేశారు: "రైతువారీ భూములకు వెట్టించవలసిన పన్ను ప్రభుత్వ నీటివనరులనుండి తీసుకొనే నీటికి చెల్లించేతీరువా లాండ్ రెవిన్యూక్రిందకు వస్తుంది. 1964-65 లో మొత్తము 'రెవిన్యూ, చిల్లర' పద్దుక్రింద రు 18 కోట్లు జమలు అంచనావేయబడింది. ఈ అంచనాలలో ఆంధ్రప్రదేశ్ లాండ్‌రెవిన్యూ (అదనపు శిస్తు) సెస్సుల సంస్కరణ చట్టము క్రింది వసూళ్లుకూడా చేరివున్నాయి. అనేక కాలవలు, చెరువులతోకూడిన పేరేరులాంటి నీటి వనరుల, ఒకే నీటివనరు క్రిందకు వస్తాయా రావా అని పరిశీలించుటకు ప్రభుత్వము ఒక సంఘాన్ని నియమించింది. వారి నివేదికకోసము చూస్తున్నాము.

అన్నిజిల్లాల్లోకలిసి రు 5.73 కోట్లు భూమిశిస్తు జమాయి ఏర్పడింది. ఈ బకాయిల వసూలుకు ప్రభుత్వము ప్రత్యేకక్రియ ప్రారంభించింది. ఫిబ్రవరి 8 వరకు రు 1,53,65,712 లు వగైరా జరిగింది.

జమ్మూ సరిహద్దులో పరిస్థితి-చవాన్ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 12: సమితిసైనిక పరిశీలకబృందం సూచనమూలంగా తాత్కాలికంగా కుదిరిన యుద్ధవిరమణ అనంతరం జమ్మూకు 20 మైళ్ల దూరంలో అంతర్జాతీయ సరిహద్దుమీదవున్న గోరీల దొడ్డి ప్రాంతంలో పాకిస్తాన్ సైన్యాల కాల్పులు ఆగిపోయినట్లు రక్షణమంత్రి శ్రీ చవాన్ నేడు లోక్‌సభకు తెలియజేశారు.

శ్రీ హెంబారువా, ఇంకా 9 మంది ఇతరులు తెచ్చిన సావధానపు నోటీసుపై మాట్లాడుతూ, ఆ ప్రాంతంలో యుద్ధవిరమణ అవకాశాలగూర్చి సమితి పరిశీలకులు అన్వేషిస్తున్నారనిగూడా ఆయన తెలియజేశారు.

"ఇప్పుడు ఈ యుద్ధవిరమణ షరతులపై మంతనాలు సాగుతున్నాయి. ఈలోగా వారు తాత్కాలికయుద్ధవిరమణను నూచించిన కారణంచేత, నిన్న ఉదయం 6—30 దగ్గరనుంచి ఇవ్వాళ్ల 12 గంటలదాకా తాత్కాలికయుద్ధ విరమణ పాటింపబడుతున్నది. ఈ వ్యవధిలో పరిశీలకులు ఆ ప్రాంతాన్ని దర్శించడానికి వీలుగా ఈ ఏర్పాటు జరిగింది" అన్నారు.

ఆయన ఇంకా ఇట్లా అన్నారు: "నిన్న ఉదయం పాకిస్తానీలు భారత్‌పై మూడుగంటలపాటు అదేపనిగా కాల్పులు సాగించారు. తెల్లవారుఘామున 2—45 కు భారత్‌తాలూకు కందకాలపై ఒక గ్రెనేడ్‌ను విసిరారు. ఆతర్వాత 15 నిమిషాలలో కాల్పులు మొదలుపెట్టారు. అప్పటినుంచి ఆ కాల్పులు అట్లా 3 గంటల పాటు సాగాయి. క్రమంగా వారు తాముకాల్పులు సాగిస్తున్న రంగాన్ని గూడా విస్తరింపజేశారు.

పాకిస్తానీల కాల్పులు తాత్కాలిక విరమణ. సరిహద్దునుంచి వేలాదిజనం తరలింపు

జమ్మూ, మార్చి 12: జమ్మూ సరిహద్దున పాకిస్తానీల కాల్పుల మూలంగా రామ్‌గడ్ ప్రాంతంలోని 6 గ్రామాలనుంచి వసీపిల్ల బాలాదీ కొన్నివేలమంది తరలివచ్చి వజానకోట రోడ్డు మీదగల భాజ్‌పూర్‌లో తలదాచుకొంటున్నారు.

ఆ గ్రామాలపై నిన్న ప్రొద్దున కూడా పాకిస్తానీల కాల్పులు ఇక్కడికి కొనసాగినట్టు తెలియ వచ్చింది. నిన్న ఉదయం 6—30 నుంచి సాయంత్రం 5—30 వరకూ తాత్కాలికంగా కాల్పులు విరమించ వలసిందిగా సమితి పరిశీలకులుకోరారని, అందుకు రెండు పక్షాలూ సమ్మతించి, కాల్పులు ఆపివేసినవని ఢిల్లీలో నిన్న సాయంత్రం తెలిసింది.

కాశ్మీర్ ప్రధాని సాదిక్, మరి ముగ్గురు మంత్రులూ నిన్న ఈ కాల్పులు జరిగిన ప్రాంతాలకు వెళ్ళి చూశారు. ప్రధాని సాదిక్, బాజ్‌పూర్‌లో శిబిరాలలో ఉంటున్న వారిని ఉద్దేశించి మాట్లాడుతూ, శాంతంగా జీవిస్తున్న ప్రజలపై అకారణంగా కాల్పులకు దిగినందుకు పాకిస్తాన్‌ను విమర్శించారు.

సరిహద్దులో, ఒత్తిడి ఎక్కువ జేసి, ఉద్రిక్తత కలిగించి ఆ సాకుతో మళ్ళీ కాశ్మీర్ వ్యవహారాన్ని భద్రతామండలి ముందు పెట్టటానికి పాకిస్తాన్ ఎత్తు వేసిందనీ, ఈ కాల్పులు అందులో భాగమేనని ఆయన అన్నారు, ఈలా దుర్మార్గపు పెత్తులో పాకిస్తాన్ మళ్ళీ పూర్తిగా పరాజయం పొందగలదనే తమ నమ్మకమని కూడా ఆయన అన్నారు.

శ్రీ సాదిక్ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ సరిహద్దు ప్రాంత ప్రజలలో ధైర్య స్థైర్యాలేమీ తగ్గలేదన్నారు

కాశ్మీర్ రాష్ట్రీయ వ్యవహారాల మంత్రి జి. పి. ధార్ శాసన సభలో ఈ విషయమై ఒక ప్రకటన చేశారు. పాకిస్తానీలు పౌరుల పైకి కాల్పులు జరుపుతున్నారనేది స్పష్టం. భారత ప్రాంతంలో 4 లేక 6 వేల గజాలు దూరం వరకూ గురిపెట్టుకొని వారు శతఘ్నులనూ కలుస్తున్నారు. సోమవారం ఉదయం ప్రారంభమై, మంగళవారం కూడా సాగిన కాల్పులలో ఒక బాలిక సహా ఇద్దరు మరణించారు. ఒక పసి బిడ్డకు గాయం అయింది. ఈ కాల్పులు ప్రజా జీవితాన్ని కొంత తారుమారు చేసినా, ధైర్య స్థైర్యాలతో వారు పరిస్థితిని ఎదుర్కొనటం ప్రశంసనీయం. ప్రభుత్వం వారికి కావలసిన సహాయం అంతా చేస్తుంది.

అసలు అక్కడ తగాదా ఏమిటో ఆయన ఇట్లా వివరించారు: అక్కడ ఉన్న శ్మశాన వాటికలోకి కొన్ని వారాల క్రితం పాకిస్తానీలు బలాత్కారంగా ప్రవేశించటంతో ఈ తగవు రగిలింది. ఆ శ్మశాన వాటిక జమ్ము కాశ్మీర్ రాష్ట్రంలో లేదని 1915లో అప్పటి భారత ప్రభుత్వం నిర్ణయించింది. పాకిస్తానీలకు ఈ విషయం తెలిసిందే. కనుకనే వారు ఈ విషయమై చర్చకు దిగటానికి విరాకరించారు.

భారతదేశంలో లోతుగా వారు ప్రవేశించుకొని వచ్చినవి, ఆ ప్రాంతంలోని గ్రామస్తులకు ప్రాణాపాయకరమైన పరిస్థితినిగూడా తెచ్చిపెట్టారు.

మార్చి 17 నమండలిలో కాశ్మీర్ సమస్యపైచర్చ

అధికార ప్రకటన: పాక్ అభ్యర్థనను అమెరికా, బ్రిటన్‌ల సమర్థన

ఐక్యరాజ్యసమితి, మార్చి 12:

పాకిస్తాన్ అభ్యర్థనను పురస్కరించుకొని కాశ్మీర్‌పై చర్చ జరిపేందుకుగాను భద్రతామండలి మార్చి 17 మంగళవారంనాడు సమావేశం అవుతుంది.

స్థానిక కాలమాన ప్రకారము మధ్యాహ్నం మూడు గంటలకు మండలిలో చర్చ మొదలవుతుంది. భారత కాలమానం ప్రకారం అయితే ఈ చర్చ మార్చి 18 న రాత్రి 1—30 కు ప్రారంభం అవుతుం దన్న మాట. ఈ సమావేశాన్ని గూర్చిన ప్రకటన నిన్న సాయంత్రం జారీ చేయబడింది.

ఈ చర్చకు ఈ నెలది మండలి ఈ వెంట అధ్యక్షుడు శ్రీ బ్యూలిమండలిలోని తక్కిన సభ్యులతో సంప్రదింపులు జరిపినమీదట నిర్ణయించారు.

ఇప్పుడు ఈ సమావేశం ఏర్పాటుకు రష్యా, చెకోస్లొవేకియాలు వ్యతిరేకించాయని తెలుస్తున్నది.

పాకిస్తాన్ అభ్యర్థనను బలపరచిన రాజ్యాలలో అమెరికా, బ్రిటన్ వున్నాయని ఈ రాజ్యాలు మండలి సమావేశం 17 న జరగడాన్ని సమర్థించాయని తెలుస్తున్నది.

ఫిబ్రవరి 17 న భద్రతామండలి సమస్యపై ఎటువంటి చర్య తీసుకోకుండా వాయిదాపడింది. అయితే గతవారంలో తిరిగి పాకిస్తాన్ ఈ సమస్యపై చర్చకు మండలి తిరిగి సమావేశం జరగాలని కోరింది. భారతదేశం ఇందుకు అభ్యంతరాన్ని తెలియజేసింది. సమావేశం ఏర్పాటు ప్రయత్నాన్ని ప్రతిఘటించింది.

బస్సుల రవాణా జాతీయస్థితి

తృప్తికరంగాలేదని కేంద్రమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 11: బస్సు ప్రయాణాలకు సంబంధించి సంతపరకు రోడ్డు రవాణా జాతీయం అమలు జరిగిన తీరు, అభివృద్ధి, తృప్తికరంగాలేదని కేంద్రరవాణా మంత్రి శ్రీ రాజబహదూర్ నేడు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వారిచ్చిన విందులో అంగీకరించారు.

రవాణా పరిశ్రమకు సంబంధించిన అన్ని రంగాలను జాతీయంచేయడం సాధ్యంగాదని, ప్రభుత్వ—ప్రయివేటు వ్యవస్థల సహజీవనం సాగాలని, మాచించారు. 1962 తో పోలిస్తే 1981 నాటికి "రోడ్డు పోలేజి" 20 రెట్లు పెరగగలదని అంచనావేశారు. అవసరాలకు రద్దీకి తగినట్లుగా సౌకర్యాలు కలిగించేనిమిత్తం తమ శక్తినంతవదలను నమకూర్చుకోవాలని కోరారు. డ్రయివర్లు, మెకానిక్‌ల శిక్షణపాఠశాలల ఏర్పాటుకు ఈ సంస్థ పథకం వేసేందుకు అభినందించారు. ప్రభుత్వం అమలుచేసే అధికారుల శిక్షణ కార్యక్రమంలో ప్రయివేటు రంగం ఉద్యోగులుకూడా చేర్చుకోవేంగతి ఆలోచిస్తామన్నారు.

జూన్‌లో పాక్‌కు సబ్మెరైన్

అమెరికా నౌకాశాఖ ప్రకటన

వాషింగ్టన్, మార్చి 12: పాకిస్తాన్‌కు జూన్‌లో ఒక సబ్మెరైన్‌ను తాము సమకూర్చి చేయనున్నట్లు అమెరికా నౌకా శాఖవారు ప్రకటించారు.

పాకిస్తాన్‌కు అమెరికా ఇచ్చే సబ్మెరైన్ పేరు "డయబ్లో" ఇటువంటి సబ్మెరైన్‌లు రెండో ప్రపంచ యుద్ధంలో వాడబడినాయి. కన్నెక్టికట్‌లోని మ్యాండన్ నౌకాశ్రయంలో దీనిని అమెరికా పాకిస్తాన్‌కు అందచేస్తుంది.

బంధుప్రీతి ఆరోపణలపై

రుజువుచేసే రాజీనామా మంత్రి ఏ. సి. ప్రకటన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైద్రాబాదు, మార్చి 11: పబ్లిక్ వర్క్స్ శాఖలో ప్రమోషన్ల విషయంలో తాము బంధుప్రీతిని చూపించినట్టు ఋజువుచేస్తే తమ మంత్రిపదవికి రాజీనామా యిస్తామని పబ్లిక్‌వర్క్స్ మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి నేడు శాసనసభలో తమ శాఖ బడ్జెటుపద్దులపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ ఉద్ఘాటించారు.

శ్రీ వావిలాల ఆరోపించిన 'బంధుప్రీతి-ప్రమోషన్లు' విషయం ప్రస్తావించి తాను మంత్రిగా ఉన్న గత రెండేళ్లలోను చీఫ్ ఇంజనీర్ల కమిటీవారు చేసిన నిర్ణయాలకు మినహా ఎలాంటి నిర్ణయం తానుగా చేయలేదన్నారు ఒక పదవినుండి మరొక పదవికి ప్రమోషన్ కావాలంటే మూడింట ఒకవంతుకు మాత్రమే అవకాశం ఉంటుందని, అందువల్ల ప్రమోషన్లు చేసేటప్పుడు ఆయా వ్యక్తుల శక్తిసామర్థ్యాలు నిజాయితీ మొదలైన విషయాలు పరిశీలించవలసి ఉంటుందని ఆయన అన్నారు. తమప్రమోషన్ల విషయంలో తాను బంధుప్రీతి ప్రదర్శించానని ఎవరైనా ఋజువుచేస్తే, తక్షణం రాజీనామా యిచ్చి బయటకు పోతానని శ్రీ సుబ్బారెడ్డి ఉద్ఘాటించారు.

శ్రీ వావిలాల:—ఒక టేబ్యులేషన్ విధానం వుండాలి.

శ్రీ ఏ. సి: ఆ ఒక ప్రక్క బంధుప్రీతి అంటారు. మరొకప్రక్క శక్తి సామర్థ్యాలు కావాలంటారు. విదేశాలనుండి ఉద్యోగులను రప్పించి నియమించాలన్నా ఆ విషయమై నిర్ణయించడానికి ఒక కమిటీ ఉన్నది. నాకోక్యం కాని, ప్రమేయం కాని ఎన్నడూ లేదని మరొకసారి ప్రకటిస్తున్నాను.

కొలంబో రాజ్యాల ప్రతిపాదనలు

శ్రీ శాస్త్రి ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 12: కొలంబో ప్రతిపాదనలను చైనా ఎటువంటి షరతులు లేకుండా అంగీకరించేట్లు కొలంబో రాజ్యాలు చేయగలిగితే ఆ విషయాన్ని పరిశీలన చేయటానికి భారత్ సిద్ధం అవుతుందని కేంద్ర మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడు రాజ్యసభలో వెల్లడి చేశారు.

కొలంబోలో ప్రతిపాదనలను చైనాపూర్తిగా ఆమోదించలేదు కాబట్టి వాటిని 'మూసివేయబడిన అధ్యాయం'గా చూడటం వివేకమైన పనికాదని ఆయన అన్నారు. ఈ ప్రతిపాదనలకు ఒక గడువు నిర్ణయాన్నికూడా తాము ఆమోదించమని ఆయన తెల్పారు.

మనం చేసే మార్పాలు ఉన్నదని అక్కడికా అధ్యాయం ముగిసినట్టు లోపింపజేసే పరిస్థితి గనుక ఏర్పడితే ఆ విధంగా చేయటానికి భారత ప్రభుత్వం వెనుకాడదని, కాని ఇటువంటి విషయాల్లో మనం తప్పుదారిలో నిలబడకుండా వివేకంతో మెలగాల్సి ఉన్నదని శ్రీ శాస్త్రి తెల్పారు.

భారత్‌కు బ్రిటిష్ సైనికసహాయం కోత

లండన్, మార్చి 12: భారత్‌కు బ్రిటన్ చేస్తున్న సైనిక సహాయాన్ని, 9 మిలియన్ స్టెర్లింగులనుండి 7,327,000 స్టెర్లింగులకు తగ్గించబోతున్నారు.

కామన్వెల్త్, ఇతర విదేశాలు తాలూకు సివిల్ ఆంచనాలలో ఈ విషయం వెల్లడి చేయబడింది.

విదేశాలకు ఇచ్చే గ్రాంటులు, అప్పులు, అభివృద్ధి పథకాలు మొదలైన వాటికి సంబంధించి ఈ అంచనాలలో పెద్దకోతలుపడ్డాయి. 1964-65 లో ఇటువంటి ఖర్చుల నిమిత్తం 180 మిలియన్ స్టెర్లింగులకు పెగా అంచనా వేయబడింది. ఇందులో 7 మిలియన్ పౌండ్ల కోతవుంది.

ఆడేది పాకిస్తాన్: ఆడించేది చైనా

సరిహద్దుల్లో ఉద్రేకాలపై రక్షణమంత్రి చవాన్ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 11: "పాకిస్తాన్‌ను చైనా బాగా ఉపయోగించుకుంటున్నది. భారతదేశం పైకి ఆదేశాన్ని రెచ్చగొడుతున్నది. మన సరిహద్దుల్లో ఆదేశాన్ని ఆగడాలకు రెచ్చగొట్టి, ఉద్రేకాలను పెంచాలని ఎత్తు ఎత్తింది" అని రక్షణమంత్రి శ్రీ చవాన్ నేడు రక్షణ శాఖ తాలూకు మూజువాణీ సంప్రతింపుల సందర్భంలో మాట్లాడుతూ అన్నట్లు తెలుస్తున్నది.

నేడు జరిగిన ఈ సంప్రదింపుల సందర్భ సమావేశంలో చాలామంది సభ్యులు జమ్ము సరిహద్దుల్లో పాకిస్తాన్ సాగిస్తున్న కాల్పుల పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ఇందులో జరిగిన చర్చలో ఇదే ప్రధాన విషయం అయిపోయింది.

రక్షణమంత్రి శ్రీ చవాన్ మాట్లాడుతూ ఆ సరిహద్దుల్లో ప్రతిపారీ పాకిస్తాన్ సైన్యాలే కాల్పులు సాగించుతున్న దుర్మార్గపు పెత్తు కోవద్దని సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

ఈ కాల్పులు జరిగినప్పుడల్లా భారత సైన్యాలు వేలకు ముడుముకు కూర్చున్నాయని గూడా అనుకోవద్దన్నారు.

ఈ చర్చ వ్యవహారం వెనకాతల చైనా ఉన్నదని, అందువల్ల ఇప్పుడు గనుక భారతదేశం వోర్పు మన కోల్పోయి ఏమిచేసినా, ఆ చైనా, పాకిస్తాన్‌ల వలలో చిక్కినట్టే అవుతుందని ఆయన హెచ్చరించారు.

అమెరికా సహాయంతో ఆయుధోత్పత్తి

ఇదే సమావేశంలో రక్షణమంత్రి శ్రీ చవాన్ ఆయుధోత్పత్తి నిమిత్తం దేశంలో జరుగుతున్న కృషిని గూర్చి కూడా వివరించారు. చిన్నరకం ఆయుధాలను, మందుగుండ సామగ్రిని ఉత్పత్తిచేసే కొత్త ఆర్డినెన్సు ఫ్యాక్టరీలో ఈ సంవత్సరాంతానికల్లా ఉత్పత్తి ఆరంభం కాగలదని చెప్పారు. ఇందులో భారత్‌కు అమెరికా సహాయం చేస్తున్నదని అన్నారు.

హెచ్. ఏ. ఎల్. కర్మాగారంలో ఏప్రిల్ నుంచి హెచ్ ఎల్—24 రకం సూపర్‌సానిక్ విమానాల ఉత్పత్తి ప్రారంభం అవుతుందని రష్యా సహాయంతో నిర్మాణం కానున్న సూపర్‌సానిక్ మిగ్ ఫైటర్ల ప్రాజెక్టు తాలూకు పనులు గూడా అనుకున్న ప్రకారం జరుగుతున్నాయని ఆయన తెలియజేశారు.

విదేశీ సహాయ కార్యక్రమం గాజార్తున సూపర్‌సానిక్ విమానాలను తెప్పించుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్టు గూడా ఆయన చెప్పారు.

నెహ్రూ ధర్మల్ కేంద్రంలో విద్యుదుత్పత్తిని 250 మంది 400 మెగావాట్లకు పెంచడానికి అమరమైన యంత్రాలు వగైరా సరఫరా చేసుకునేందుకు చెక్కో ప్రామెక్స్‌పోర్టు (రష్యా)తో నెహ్రూ థర్మల్ కార్పొరేషన్ ఒప్పందం కుదుర్చుకున్నది. ఈనెల 9 న న్యూఢిల్లీలో ఈ ఒప్పందంలో సంతకాలు చేస్తున్నప్పటి చిత్రం. రష్యారాయబారి శ్రీ బెనిడిక్టోవ్‌ను (ఎడమనైపునివర)కూడా చూడవచ్చు.

దక్షిణ రైల్వే

1964 ఏప్రిల్ 1 వ తేదినుంచి అమలులోకి రాగల రైళ్ళ రాకపోకల ముఖ్య మార్పులు క్రింద తెలుపబడినవి.

1. క్రొత్తగా ప్రవేశపెట్టబడిన రైళ్లు :

రైలు నెం. & వివరము	స్టేషన్	వేళ	స్టేషన్	వేళ
		గం వి		గం వి.
21 మద్రాసు–న్యూఢిల్లీ సదరన్ ఎక్స్‌ప్రెస్ (బ్రిడ్జి)	మద్రాస్ సెంట్రల్	16–30	విజయవాడ	రాక 1–00 పోక 1–20
22 న్యూఢిల్లీ–మద్రాసు సదరన్ ఎక్స్‌ప్రెస్ (బ్రిడ్జి)	విజయవాడ	రాక 1–30 పోక 1–50	మద్రాస్ సెంట్రల్	10–20

2. క్రొత్తగా ప్రవేశపెట్టబడిన స్టాపింగులు :

బ్రాడ్ గేజ్

రైలు నెం & వివరము	స్టేషన్
* 3 & 4 హావ్‌డా – మద్రాస్ మెయిల్స్	కావూరు
573 & 574 కాచిగూడ హార్బర్–అల్లీపీ లోకల్ పాసెంజర్	కలమెస్సిరి
74 కాకినాడ – బి టగుంట పాసెంజర్	అలజద్రపురం హాల్ట్
406 గుంటూరు – రేపల్లె పాసెంజర్	పెదమద్రు హాల్ట్
468 విరుదునగర్ – పరమకుడి పాసెంజర్	గోరింటాడ హాల్ట్

మీటర్ గేజ్

121 తిరుపతి ఎక్స్‌ప్రెస్	కలకపక్కం అగరం సిబ్బంది
225 & 226 విజయవాడ–బ్రోణాచలం పాసెంజరు	జగ్గంబొట్ల కృష్ణాపురం

* ఏర్‌కండిషన్డ్, మన్మాన్లనులో 160 కి మీ కంటె ఎక్కువ దూరము ప్రయాణము చేయు ప్రయాణీకులకుగాను ముందుగా తెలిపివలె అవబడును.

3. నిలిపివేయబడిన స్టాపింగులు :

మీటర్ గేజ్

రైలు నెం & వివరము	స్టేషన్
101 మద్రాసు – ధనుష్కోది బోట్‌మెయిల్	మాంబలం
103 మద్రాసు – టూటికోరిన్ ఎక్స్‌ప్రెస్	
105 మద్రాసు – తిరువేంద్రం ఎక్స్‌ప్రెస్	
113 మద్రాసు – మధురై జనతా ఎక్స్‌ప్రెస్	
119 మద్రాసు – తిరునల్వేలి ఎక్స్‌ప్రెస్	

4 వేళలలో మార్పులు :

మెయిల్, ఎక్స్‌ప్రెస్ మరియు ముఖ్యమైన వేరుగాబోవు క్రొత్త రాకపోకలకు సంబంధించిన ముఖ్యమార్పులు :

బ్రాడ్ గేజ్

రైలు నెం & వివరము	స్టేషన్	వేళ	స్టేషన్	వేళ
		గం వి		గం వి.
812 బోలార్‌పేట–మద్రాస్ పాసెంజరు	బోలార్పేట	5–15	మద్రాస్ సెంట్రల్	13–55
94 రాయచూర్–రేణిగుంట పాసెంజరు	రాయచూర్	7–00	రేణిగుంట	00–35
46 హైదరాబాద్–పూరి ఎక్స్‌ప్రెస్	విజయవాడ	2–45	పాత్రో	13–45

మీటర్ గేజ్

121 తిరుపతి ఎక్స్‌ప్రెస్	గుంటూరు	2–20	తిరువారూర్	20–15
873 కాట్పాడి–చిత్తూరు పాసెంజరు	కాట్పాడి	11–00	చిత్తూరు	16–25
203 బెంగుళూరు–పూరా ఎక్స్‌ప్రెస్	బెంగుళూరు సిటీ	10–15	పూరా	15–00
86 బెంగుళూరు–సికింద్రాబాద్ పాసెంజర్	–డిటో–	9–00	డోణాచలం	21–30

5. నేరుగా వెళ్లునటువంటి, సెకండ్ బోగీలలోను, ఏర్‌కండిషన్డ్, స్లీపర్ బోగీలలోను గల మార్పులు :

1. థ్రూ అండ్ సెకండ్ బోగీ మార్పులు :

1. ప్రవేశపెట్టబడినవి :

బ్రాడ్ గేజ్

(1) బెంగుళూరు సిటీయందు ఆది, బుధవారములలోను, న్యూఢిల్లీలో ఆది, గురు వారములలో బయలుదేరు బ్రిడ్జి నెం 8/1 మరియు 22/23 లలో నేరుగా వెళ్లునటువంటి ఉత్తర మరియు మూడవ తరగతి కంపార్టిమెంట్ బోగీ నడుపబడును

గమనిక : పైన పేర్కొనబడిన నెం III పేజీలో వివరించబడినట్లు బెంగుళూరు సిటీనుండి న్యూఢిల్లీకి వెళ్ళు నెం. 8/15 బుధ, శనివారములలో బయలుదేరుటకు బదులు ఆది బుధవారములలో బయలుదేరునని చదువుకొనవలయును.

మీటర్ గేజ్ (తత్తరం)

నెం 86, 85 బెంగుళూరు–సికింద్రాబాద్ పాసెంజర్‌లో ప్రస్తుతం నడుపబడు చున్న బెంగుళూరు సిటీ–గుంతకల్లు బోగికి బదులుగా బెంగుళూరు సిటీ–బీజాపూర్ మధ్య 86/231/234 మరియు 233/222/85 లో మూడవతరగతి బోగి నడుపబడును.

2. నెం 221/568 మరియు 567/222 లో విజయవాడ–కర్నూలు మధ్య ఒక మూడవతరగతి బోగిని నడుపబడును

2. మార్పులు

(1) మద్రాసు–తిరువేంద్రం మధ్య నెం. 109, 110 లో మద్రాసు–పెన్కోట మధ్య నడుపబడుచుండు బోగీలో రెండు, మూడవతరగతి బోగీలను తిరువేంద్రం సెంట్రల్ వరకు పొడిగించబడినవి

2. రైళ్లయందు ఏర్‌కండిషన్డ్ వసతి

బ్రాడ్ గేజ్

(1) 5 & 6 మద్రాసు–మేట్టుపాళయం మీలగిరి ఎక్స్‌ప్రెస్‌నందు ప్రస్తుతం నడుపబడుచున్న ఎనిమిది A/C, బెర్తులు, 12 మొదటి తరగతి బెర్తులుగల పార్లర్ ఏర్‌కండిషండ్ బోగికి బదులుగా 14 బెర్తులుగల పూర్తి A/C బోగినడుపబడును.

మీటర్ గేజ్

(1) వారములో మూడుమారులు నడుపబడు బెంగుళూరు–పూనా ఎక్స్‌ప్రెస్ నెం 203, 204, బెంగుళూరు సిటీయందు సోమ, బుధ, శనివారములలోను, పూనాయందు సోమ, బుధ, శుక్రవారములో బయలుదేరు ఎక్స్‌ప్రెస్ బండ్లయందు 14 A/C బెర్తులు, 14 మొదటితరగతి బెర్తులు గల పార్లర్ ఏర్‌కండిషన్డ్ బోగి ప్రవేశపెట్టబడును

3. స్లీపర్ కోచ్ సర్వీసు

బ్రాడ్ గేజ్

(1) మద్రాసు–న్యూఢిల్లీ క్రొత్తఢిల్లీ ఎక్స్‌ప్రెస్ నెం 21, 22 లందు ఒక రెండు స్లీపర్, ఒక మూడు స్లీపర్ మూడవతరగతి స్లీపర్ బోగీలు నడుపబడును

6. కొత్త వేళలు అందుకొనుట

1964 మార్చి 31 ఏప్రిల్ 1 తేది అర్ధరాత్రినుంచి కొత్తమార్పుల ప్రకారము రైళ్ళు నడుపబడును

7 హైండేబిల్‌నందు సవరణలు

రిజైస్డ్ హైండేబిల్ నందు క్రింది సవరణలను చేసికొనవలయును.

1. టేబిల్ నెం 5 నెం 543 ఒంగోలు, పాస 18–5
పోరుమామిళ్ల రాక 19–40

2 నెం 555, 552లో మేట్టుపాళయం, ఊటీకోటబుమధ్య నడుపబడునట్లు మార్పబడినది కాని మేట్టుపాళయం పాల్‌ఘాట్ మధ్య నడుపబడును

(3) నెం 494 మచిలీపట్నం పాస 5–45
విజయవాడ రాక 9–40

8 మధ్యలోగల ఇతర స్టేషనులయందలి వేళలు, ఇతర వివరాలు:

ఇతర మెయిల్, ఎక్స్‌ప్రెస్, పాసెంజరు బండ్ల వివరములు, క్రైమింగ్స్, మధ్య స్టేషనుల క్రైమింగ్స్‌లను స్టేషనులయందు ప్రక్కనుంచబడు టైమ్‌టేబిల్ పుస్తకములలోగాని, స్టేషనులయందు ప్రకటించబడిన హైండేబిల్ షీట్‌నందుగాని మామూలుగా వసనివేసి.

చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంటు.

* వర్గప్రకటనలు *

కావలెను

హైదరాబాదు, కాచిగూడలో మన్న వైద్య హాస్పిటల్‌కు ఒక కార్డియాలజిస్టు కావలయును. అభ్యర్థులు తమ బయోడేటా రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ కాపీ జెరాక్స్‌లతో హాస్పిటలు నడుపబడుచుండు అనుభవము కలిగిన (గ్రామీణ) అభ్యర్థుల దరఖాస్తులు వంద వచ్చును. నెల వేతనము రూ. తగిన ఆధారపడి రు200 నుండి 300 వరకు వుండును. అర్జీలు మార్చి 25 లోపుగా ఈ క్రింది అడ్రసుకు చేరవలయును.

72310 / 72500 పోస్ట్: జూలూరి విశేషలింగం, జనరల్ సెక్రటరీ.

పాగాకు బజారు, సికింద్రాబాదు.

కావలెను

సాలూరు మ్యూనిసిపాలిటీ

అంగీకరించబడిన సీట్లు, మరియు అందుబాటులోనున్న ఆయుర్వేదిక్ డిస్పెన్సరీకి మెడికల్ ఆఫీసరు ఉద్యోగానికి (ఎ) తరగతి రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టీషనర్తోపాటు హైదరాబాదు గవర్నమెంటు ఆయుర్వేదిక్ కాలేజీ (గాడ్యుయేట్) అభ్యర్థులు కావలెను. దరఖాస్తులు తేది 20-3-64 వరకు అందుకొనబడును.

దరఖాస్తు దారులు తమ వయస్సు, పూర్వానుభవము గురించి వివరాలు తెల్పవలెను.

(సం) టి. వి. సుబ్రహ్మణ్యేశ్వరరావు, కార్యనిర్వహణాధికారి, సాలూరు మునిసిపాలిటీ.

కర్నూలు జిల్లాజడ్జి కోర్టులో

O P 5/64

అర్జీదారు: పల్లా వెంకటరామయ్య, శ్రీనివాసుల మైనరుల విషయంలో మైనరుల గార్డియన్ పల్లా కృష్ణమూర్తి.

పైన పేర్కొనబడిన మైనరులకు చెందిన రుద్రవరం గ్రామములోని స.నెంబరు 149, 405 448 లోని ఒక ఇంటిని అమ్మడానికి అనుమతి కోరుతున్నారు. అర్జీదారు తగిన ఆధారాలు చేయవలసి వుంటున్నారు. వారు తేది 16-3-1964 తేదికి హాజరై వుండవలెను. ఎవరైనా ఈ అర్జీకు అభ్యంతరం చెప్పదలచినట్లయితే కోర్టులో పుదయం 10 గంటలకు హాజరై తెలుపుకోవలయును. వివరములకు అర్జీదారు అడ్వకేటు ఆఫీసులో పుచితముగా తెలుపుకొనవచ్చును.

టి. సత్యనారాయణ, వకీలు.

భారత విమానదళమునకు వైమానికుల ఎన్నిక

భారత విమానదళములో వైమానికులను చేర్చుకొనుటకై అభ్యర్థులను యింటర్వ్యూ చేయబడును.

వయస్సు: వైమానికులుగా చేర్చుకొనుటకై అభ్యర్థి 17 నుండి 20 సంవత్సరముల మధ్య వయస్సులో వుండవలెను.

అర్హతలు: మెట్రిక్యులేషన్ లేక దానికి సమానమైన పరీక్ష పూర్తి చేసియుండవలెను. సాంకేతిక వృత్తులకు సైన్సు, మేథమేటిక్స్ చదివి వుండవలెను. గ్రూప్ V వృత్తులకు మెట్రిక్యులేషన్ పరీక్ష కానివారిని తీసికొను విషయము ఆలోచింపబడును.

శరీరక స్థాయి : ఎత్తు 5 అడుగుల అంతకు పైన; 30" పైబడిన ఛాతీ కొలత, విస్తరించిన 32" ఉండవలెను. బరువు 105 పౌండులకు తక్కువ ఉండరాదు. మూపు, విపిక, శరీర ఆరోగ్యస్థితి సాధారణ స్థాయిలో వుండవలెను

అభ్యర్థుల ఎన్నిక. రిక్రూటింగ్ ఆఫీసరుచే యివ్వబడు తగుమైన పరీక్షలందు వెన్నుపై ఆధారపడి యుండును

అర్హులైన అభ్యర్థులు తమ స్వంతఖర్చు మీద స్వయముగా ఎయిర్‌ఫోర్స్ రిక్రూటింగ్ ఆఫీసు, ఏర్‌ఫోర్స్ స్టేషన్, బీగంపేట, హైదరాబాదు, పద్మ ప్రక్క సోమవారము ఉదయము 7–30 గంటలకు ఈ క్రింద తెలిపిన ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావలెను.

(1) ఎడుకేషనల్ సర్టిఫికెట్ (మెట్రిక్/ఎస్.ఎస్.ఎల్.సి/ఎస్ ఎస్ సి.)

(2) గ్రామ ఆఫీసరు, హెడ్‌మాస్టరు, శేక ప్రిన్సిపాలుయొక్క సంతకములు కలిగిన సర్టిఫికేటు, గడచిన ఆరు నెలలలోపల పొందినది.

అభ్యర్థులను ఈ క్రింద తెలిపిన అంశములోకూడా పరీక్షించబడును/అంచనా వేయబడును.

1. బర్త్ సర్టిఫికెట్ పైమ్యాక్సు, పీ. దర్శిలో ది ఇన్‌పెక్టరు ను బంగళాకు ఎదురుగా ఆఫీసు వారు–పోస్ట్ 7 మార్చి 1964 ఉదయం 11–30 గంటలకు.

2. మునిసిపల్ (ట్రాపెల్సు) బంగళా, రాజమహేంద్రవరం 28 మార్చి 1964 ఉదయం 7-30 గంటలకు.

3. ఎంప్లాయిమెంటు ఎక్స్‌ఛేంజి ఆఫీసు, కర్నూలు–తేది 28 మార్చి 1964 మధ్యాహ్నము 2 గంటలకు

అభ్యర్థులను పూర్తిగా విడుదల చేయుటకు ముందు ఏకీందరాబాద్ (బిగంపేట) లో పరీక్షలకు, యింటర్వ్యూలకు మెడికల్ పరీక్షలకు కనిసము 4 లేక 5 దినములు వుండవలసి వచ్చును కాబట్టి యీ కాలములో అభ్యర్థులు తమ భోజన నివాస వసతులు తామే యేర్పాటు చేసికొనవలెను

మొదటి దినము అంగీకరించిన వారినే తత్పశ్చాత్ దినముల పరీక్షలకు తీసికోబడుదురు.

తెలుగులో కుట్టుపనికి ఇండస్ట్రీస్ పుస్తకం

దీనిలో విజయ చిన్న తరహాపరిశ్రమలు పరిచయపరచబడ్డవి. పేజీలు. 854 పేజీలు. రు. 13/- ఇతర వివరాలు రు. 12-50 పోస్టేజి రు 1-61

COTTAGE INDUSTRY (AN-27)
PB: 1282, Jumna Road, Delhi.

మోటారు మాన్యుయల్

మెకానికల్ భాగము రు. 6, ఎలక్ట్రికల్ భాగము రు.6, స్టీమ్ ఇంజిన్ డ్రైవింగ్ రు.5, ఆయిల్ ఇంజన్ డ్రైవింగ్ రు. 5, మెకానిక్స్ రు. 5 [illegible] తెలుగు పుస్తకములు కోట్ల మోటారు కార్మికుల సంఘము, చింతగుంట పాలెం, బందరు పోస్టు (కృష్ణాజిల్లా)

బహిరంగ వేలము

పాతగుంటు పంచాయతీ, చిత్తూరుజిల్లా

1964-65 సం॥ నకు వారపు సంతలో రుసుములు వసూలు చేసే హక్కు 27-3-64 తేది మధ్యాహ్నం 3 గంటలకు పంచాయతీ ప్రెసిడెంటువారు వారివద్ద ఆఫీసు కార్యాలయములో వేలం వేయబడును వేలం వచ్చినట్లు అంగీకరించబడిన వారు పనిచేయు కాలములో తెలియకొనవచ్చును. జి. వేణుగోపాలరెడ్డి, ప్రెసిడెంటు, పాతగుంట పంచాయతీ

సాహిసీస్ – ఫోన్ : 41310
రాజకుమారి థియేటర్
సాండిబజార్, టి. నగర్, మద్రాస్
రోజూ 3–00, 6–15, రా॥ 9–30
అందరికీ చూపబడును

పదవార్షిక మరియు కడపటివారము! వేటిచరకు తీసిన సంచలనాత్మక చిత్రాలలో కెల్లా మిక్కిలి గొప్పదిగా ఉంటుంది. మీ జీవితంలో మీరు ఒకే ఒక మంచి చిత్రాన్ని చూడదలచుకుంటే, మీరు తప్పక చూడదగిన ఆ ఒక్క చిత్రం ఇదే!

ఇట్టి చిత్రాలు మళ్ళీ కష్టం

బార్బరా హెట్టన్ – పీటర్ లారెన్

* ఎల్ సిడ్ * EL CID *

మన్నార్ పిక్చర్స్ & టెక్నికలర్

కడపటిఆటల తరువాత బస్సు వసతి గలదు ఆదివారం 15 వ తేదీ ఉ॥ 9-45 గం॥ లకు తగ్గించబడ్డ రేట్లు, అందరికీ చూపబడును. తెలుగు ఉగాదికి ప్రత్యేకంగా ఎన్నుకోబడిన, చిత్రాలలో మేటి చిత్రము

ఎస్టర్ (వేలింగ్ బ్యూటీ) విలియమ్స్ "ది బిగ్ షో"

సినిమా స్కోప్ & టెక్నికలర్‌లో

మీ కుటుంబాన్నంతా తీసుకోరండి. మీరంతా యీ చిత్రాన్నిచూచి తప్పకుండా ఆనందిస్తారు

క్రీడారంగం

జపాన్‌తో హాకీ టెస్టుకు భారతదేశం జట్టు

భారతజట్టులో ఇంకా ఈ క్రిందిఆటగాళ్లు వున్నారు అలగ్జాండర్, హరసింగ్, దేవ్‌రాజ్, ఆర్ షా. గుర్బాక్సిం గ్, జోగిందర్‌సింగ్, పీటర్ లేక దర్శన్‌సింగ్, హర్బిందర్‌సింగ్, ఖామ్రువామాన్, అలిఅంబాడ్

దక్షిణమండలం జట్టు

మార్చి 15 వ ఎగ్మూర్ స్టేడియం గ్రౌండ్‌లో జపానుజట్టుకు, దక్షిణమండలం జట్టుకు పోటీలు జరుగుతాయి దక్షిణ మండలంజట్టుకు యమ్యూల్ కెప్టెన్‌గా వుంటాడు. ఈ జట్టులో ఇతర ఆటగాళ్ళు వీరు. మునీర్ నయుత్, ఇందర్‌సింగ్, వటరాజన్, బడియుద్దీన్, దాస్, కదిరేశన్, జఖ్యార్, నాగరాజ్, ఆంటోని, ఓస్మాన్‌ఖాన్

స్త్రీల జట్టు

జపాను స్త్రీలజట్టుతో ఆడేందుకుగాను అఖిలభారత స్త్రీల హాకీ ఫెడరేషన్ సెలెక్షన్ కమిటీ 16 మందిని ఎంచింది భారతజట్టుకు ఎల్వా రాబిట్టా కెప్టెన్‌గా వుంటారు డోరి లారాపార్ వైస్ కెప్టెన్‌గా వుంటారు, ఇప్పుడు ఎంచబడిన వారిలో ఇంకా ఈ క్రింది వారుగూడా వున్నారు.

ఇ నజారత్, జీత్‌దిదా పటేల్, దుర్గ నగిల్, చంద్రకిలా పండిట్, మీ ఛట్టా సరోజ్ గ్యూరాల్, ఆశాబెనర్జీ, జి. సెల్వాండెజ్, విజాషా, నిర్మలమండన, పర్సీలిగ్ మేరీమారిస్, రీటాబ్రిటో

మలేషియాలో నిర్బంధ సైన్య సేకరణ

క్వాలా లంపూర్, మార్చి 10 యుద్ధ సేవకు, దేశ రక్షణకు ప్రజలను నిర్బంధంగా సైన్యంలోకి తీసుకుంటున్నట్టు నేడు మలేసియా ప్రభుత్వం ప్రకటించింది.

ఇండోనీషియాతో శాంతి సమాలోచనలు విఫలమైన తర్వాత ఈ ప్రకటన వెలువడింది.

ప్రభుత్వం 21-29 నిర్బంధసన్నులోన్ని వారిని పిలువ నంబటానికి నంకల్పిస్తున్నదని ప్రకటన తెల్పింది. ప్రత్యేక మంత్రి మండలి సమావేశానంతరం ఈ ప్రకటన వెలువడింది

శ్రీశైలం క్షేత్రంలో ఉగాది ఉత్సవాలు

('ఆంధ్రప్రభ' ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 6 : శ్రీ శ్రీశైల మహాక్షేత్రంలో మార్చి 11 ఫాల్గుణ బహుళ ద్వాదశి నుండి ఉగాది ఉత్సవాలు మామూలుగా జరుగుతాయని, క్రోధి సంవత్సర చైత్ర శుద్ధ విదియవరకు సైదభోపేతంగా జరపడానికి నన్నాహాలు జరుగుతున్నాయని, దేవస్థాన కార్య నిర్వాహక ఉద్యోగి శ్రీ పి. సీతారామయ్య ప్రాన్నున్నారు.

మార్చి 11న శ్రీ భ్రమరాంబా మల్లికార్జునులకు రావణ వాహన సేవ, 12 స్వామి వారికి లక్ష బిల్వార్చన, మహారుద్రాభిషేకములు, దేవికి కుంకుమార్చనలు జరుగుతాయి. చతుర్దశి శుక్రవారం శ్రీ భ్రమరాంబాదేవికి పుట్టింటి వారిచే కుంకుమార్చనలు, వస్త్ర భరణముల సమర్పణ రాత్రి స్వామికి, భ్రమరాంబకు కైలాస వాహన సేవ, కల్యాణం జరుగుతుంది

మార్చి 14 పాడ్యమి నాడు నిలువుకుమ్మ భక్షణం, తైలాభ్యంగనం పంచాంగ శ్రవణం పండి నంది వాహనసేవ, రాత్రి కల్యాణం జరుగుతాయి. మార్చి 15వ రథోత్సవ సేవ జరుగుతుంది

ఈ సంవత్సరం మార్చి 15 నుంచి అధిక చైత్రం ఆగుటచేత మామూలుగా జరిగే వసంత నవరాత్రి ఉత్సవాలు, రథోత్సవం నిజచైత్రంలో జరుగుతాయి. అధిక చైత్ర పూర్ణిమకు శ్రీ భ్రమరాంబాదేవికి మామూలుగా జరిగించే నిత్యోత్సవాలు, అర్చనలు, కూష్మాండబలి, కుంభోత్సవం, నిత్యోత్సవం యథా ప్రకారం జరుగుతాయి.

కాళహస్తిలో ఉగాది ఉత్సవాలు

('ఆంధ్రప్రభ' ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 6 : కాళహస్తిలో ఉగాది ఉత్సవాలు 15 నుంచి 19 వరకు జరుగుతాయని కాళహస్తి దేవస్థానం ట్రస్టీ శ్రీ దేవులపల్లి సుబ్రహ్మణ్య శాస్త్రి ప్రాన్నున్నారు మార్చి 15వ శ్రీ శ్వేత (వసూవాంబ ఈశ్వరులకు రుద్రాభిషేక అంబారీ, 16 బవాళీ అంబారీ, వెండిగుర్రం, సింహములు వాహనములు, 17వ వెండి అంబారీ కామధేనువు వాహన సేవలు, 18వ వెండి పల్లకి సేవ, 19వ లోపల పల్లకీ సేవ జరుగగలవు శ్రీ కాళహస్తీశ్వర స్వామిని భక్తులు దర్శించి తరించాలని శ్రీ శాస్త్రి ప్రాన్నున్నారు

ప్రకటన

పొన్నలగడ్డ గ్రామములోని సి॥ నెం 215లోని నా తాలూకు మూడు యకరములను ఆరికట్ల వెంకటరెడ్డి అనువారు విక్రయించుటకు వీలు లేదని, నిజమైన పరిస్థితులు తెలియకుండా రిజిస్ట్రేషను చేసి ఇచ్చినట్లయితే అట్టి వంగ తుగుల మీద అనువారు కోర్టువారి ఎదుటనుగాని ఎవరు కోరినా నాకు నష్టం కలుగుతుంది. కనుక ఎవరు కొనదలచిన వారు నా వద్ద నుండి యిడ్డ నెత్తి చేసుకోవలెను ఇందు కుగాను తెల్పడమైనది.

కాళ్ళ శేషిరెడ్డి, గుంటూరు మకాం.

మద్రాసు వార్తలు

రాజ్యసభ ఎన్నికలకు నామినేషనులు

మద్రాస్, మార్చి 11 : శాసనసభమండి రాజ్యసభకు జరుగుతున్న ఎన్నికలో 6 స్థానాలకు 7 గురు అభ్యర్థులు నామినేషనులు దాఖలు చేశారు శాసన మండలిలోని 7 ఖాళీలకు 8 నామినేషనులు అందాయి సరిత్రమంత్రి శ్రీ వెంకట్రామన్ మరల శాసన మండలి సభ్యత్వానికి పోటీ చేస్తున్నారు రాజ్యసభ సభ్యులు, మాజీ మంత్రి శ్రీ మాణిక్యవేలు తిరిగి శాసనమండలికి నామినేషన్ వేశారు.

రాజ్యసభకు దాఖలైన నామినేషనులు శ్రీ ఎస్ ఎస్ వాసన్, జి రాజగోపాలన్, టి వి ఆనందన్, డా ఎస్. చంద్రశేఖర్, కె రాజారాంనాయుడు (కాంగ్రెసు), ఎస్ ఎస్ మరియు స్వామి (స్వతంత్ర) అబ్దుల్ సమద్ (ముస్లిం లీగు)

శాసన మండలి శ్రీయుతులు ఆర్ వెంకట్రామన్, యం ఎ. మాణిక్యవేలు, మోహన్, లాల్ మెహతా, యం ఎతిరాజులు, శ్రీమతి లక్ష్మీ కృష్ణమూర్తి (కాంగ్రెసు), సి పి చిత్తరసు, యన్ వి. నటరాజన్ (డి యం కె) ఎస్ యం. దొరైరాజ (ఇం) నామినేషనుల పరిశీలన 13 వ తేదీ ఉదయం 11 గంటలకు జరుగుతుంది.

చేనేతవారికోసం ఆర్థిక సహాయ సంస్థ

మద్రాస్, మార్చి 11 : సహకార సంస్థల క్రిందలేని, చేనేతవారికోసము ఆర్థిక సహాయ సంస్థ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వము అనుమతించినట్లు పరిశ్రమల మంత్రి శ్రీ వెంకటరామన్ శాసనసభలో తెలియజేశారు ఈ సంస్థలో రాష్ట్ర ప్రభుత్వము రు. 10 లక్షలు పెట్టుబడి పెట్టుతుందన్నారు.

బస్సు ఛార్జీలను మార్చే ఆలోచన

మద్రాస్, మార్చి 11 రాష్ట్రంలో అమలులోవున్న బస్సు ఛార్జీలను మార్చే విషయం పరిశీలనలో ఉన్నట్లు పరిశ్రమల మంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్ చెప్పారు నేడు శాసనసభలో ఒక ప్రశ్నకు సమాధానము ఇస్తూ, 1963 ఆగస్టులో ప్రకటించిన ప్రకటనపై వచ్చిన సలహాలను మూడనలను పరిశీలించి త్వరలో నిర్ణయం జరుగగలదని ఆయన అన్నారు.

కొట్టకల్ ఆర్య వైద్యశాల శాఖ

మద్రాస్, మార్చి 11 : వైద్యరత్న శ్రీ పి ఎమ్. వారియర్ త్యాగరాయనగర్, నెం. 11 మంగేష్‌పితీలో కొట్టకల్ ఆర్య వైద్యశాల బ్రాంచికి ప్రారంభోత్సవము జరిపారు. శ్రీమతి టి. ఆర్. విలాసిని వారియర్ అధ్యక్షతలకు స్వాగతము చెప్పారు. 1902 లో స్థాపించబడిన ఈ వైద్యశాల కేరళలోనేగాక, దేశమంతటా ఆయుర్వేద వైద్యాభివృద్ధికి కృషి చేస్తోంది.

మైలాపూరు కేసరీ ఉత్తమ పాఠశాల

లేబొరేటరీ భవనాలకు శంకుస్థాపన

మద్రాసు, మార్చి 10 కేసరి హైస్కూలు (మైలాపూరు) ఆవరణలో తమిళ 5 వ తేదీ ఉదయం లేబొరేటరీ భవనములకు శంకుస్థాపనోత్సవము వైభవంగా జరిగింది పాఠశాల ప్రాంగణావరణ స్థలాన్ని చక్కగా అలంకరించారు. ప్రముఖ కంట్రాక్టరు శ్రీ పి పాపన్, నత్యవారాయణ, వారిపత్నులు శ్రీమతి బాలమ్మ గారలు వేదోక్తముగా శంకుస్థాపనమహోత్సవాన్ని స్వయముగా నిర్వహించారు. వారికుటుంబముతోపాటు వారి ఆఫీసు సిబ్బందికూడా దీనికి పోటెరయివారు. కేసరి విద్యాసంస్థ అధ్యక్షులు శ్రీ నడుంగాడిగారు వారి పత్నిమణి శ్రీమతి శారదమ్మ ఈ విద్యాసంస్థ కార్యదర్శి సభ్యులు శ్రీ డాక్టర్ శేషగిరిరావు ప్రభృతులు పురప్రముఖులు పలువురు విచ్చేశారు. ఉపాధ్యాయ బృందము అతిథులను ఆహ్వానించి చందన తాంబూలాదులతో సత్కరించారు భవన నిర్మాణముపందానికి మూపి ఈ మహోత్సవమునకు వచ్చిన అతిథులందరికీ ప్రధానోపాధ్యాయులు కె. వెంకటరాజాగారు తమ కృతజ్ఞత తెలియజేశారు.

మార్కెట్‌ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, మార్చి 12 : శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త్ ఆన్డ్ కంపెనీ హైదరాబాదు

1. వన్నబియ్యం	67/70
2. దొడ్డబియ్యం	55/60
3. అక్కులబియ్యం	
4. నంబరు 19 బియ్యం	
5. గొటి బియ్యం	
6. నెం. 24 బియ్యం	
7. ఎం. టి. టి బియ్యం	
8. కుసుమ బియ్యం	
10. దీపిబోగాలు బియ్యం	
11. తెల్ల జొన్నలు	49/52
12. సాప్తి జొన్నలు	40/44
13. నల్ల జొన్నలు	40/41
14. నమపు	140/145
15. కందులు	7 /78
16. ఎర్రకందులు	66/73
17. పెసలు	64/70
18. మినుములు	64/70
19. అలసలు	
20. శనగలు	59/60 50
21. ఉలవలు	35/36
22. నిల్లము	59/60
23. మిర్చి	170/223
24. చింతపండు	68/86
25. తలి గడ	12/16 00
26. గోధుమలు	72/78
27. పిల్లగోధుమలు	60/61
28. మక్క గోధుమలు	60/62
29. కుసుమలు	55/58 50
30. నువ్వులు	1/135
31. ఇలాతి నలుకు చిన్నవి	88/89
32. ఇలాతి నవ్వు పెద్దది	120/122
33. ఆముదాలు	67/68 50
34. పత్తి గింజలు	39/41
35. నూనె	20 25/20 50
36. పెద్ద కందినవ్వు	100/104
37. చిన్న కందినవ్వు	86/95
38. పెనరినవ్వు	94/96
39. శనగ నవ్వు	95/100
40. నీవ శనగ నవ్వు	72/74
41. విత్తనవ్వు	83/84
42. లంక నవ్వు	73 75
43. ఛనాలు - -	125/140
44. ఇలాతికాయ	

వెండి మార్కెట్

హైదరాబాద్, మార్చి 12: సమ్మర్ రాయుడులుగారి చంద్రయ్య వెండి బంగారం వర్తకులు, ఏడ్డి యాంబర్‌బజార్, హైదరాబాదు, ఫోన్ నంబరు 4890

1. వెండి 1 కిలోగ్రాము	రు. 256-00
2. వెండి 10 గ్రాములు	రు. 2-62

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, మార్చి 12 :

వెండి కిలోగ్రాం	రు 259 00
వెండి విల్లరదర (10 గ్రాములు)	2 62

వేరుశెనగ మూట

మద్రాసు గిడ్డంగివద విల్లకగా (100 కిలోగ్రాములు)	రిడి రు 195.50

వేరుశెనగ బిండి

72 కిలోగ్రాముల బస్తా	రు. 29.25

అముదం

(100 కిలో గ్రాం) తిరువణ్ణామలై	రు. 155

వేరుశెనగ కాయలు

మేలురకం వంట 80 కిలోగ్రాం బోల్డు సుపీరియర్	
కిలాలవు వంట రు	82-00

కొబ్బరిమూట

(16 5 కిలోగ్రాం)	
క్విలన్ యం. యస్.	రు. 48 00
అరకోణ	రు. 47 00
రాజా	రు 47 00

న్యూయార్క్ ప్రత్తిమార్కెట్

న్యూయార్క్, మార్చి 11 : మే వాయిదా ధరలు నేడు ఇలా వున్నవి

ప్రారంభం ధర	33 35
తుదిముంపు ధర	33 35

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు : ఉ: 7; మ: 1.50; సా: 7; ఆంగ్లంలో వార్తలు : ఉ: 8; మ: 1.30; సా: 6; రా: 9.]

శనివారం, మార్చి 14

హైదరాబాద్-ఎ

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-45 (విజయవాడనుండి రిలే) 6-55 మాటీముక్తావళి 7-15 (విజయవాడ నుండి రిలే) 7-30 లలిత సంగీతం: 7-45 సుగం సంగీత్ 8-15 విజయవాడవలె,

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 (విజయవాడనుండి రిలే) 1-30 సినీరాగ: 2-00 బిరాజ 3-30 బాలానందం

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-20 వరవీణ 7-15 భజనీత్ 7-25 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ) 7-30 బి వలె 7-40 చిత్రసీమ 8-00 (సంగం (ఉర్దూ) 8-10 బి వలె 8-30 ఫిల్మ్‌వలె 11-05 ప్రసారసమాప్తి.

హైదరాబాద్ (బి)

(89.42 మీటర్లు)

ఉ॥ 6

సరిహద్దులో 'అసంతృప్తి కరమైన' రక్షణ ఏర్పాట్లు

లోక్‌సభలో త్యాగి నిశితవిమర్శ

న్యూఢిల్లీ, మార్చి 11: సరిహద్దుల్లో రక్షణ ఏర్పాట్లు తృప్తికరంగా లేవనీ, ప్రభుత్వం తగిన ఏర్పాట్లు చేయనైనా చేయాలి-లేదా అధికారంనుంచి తప్పుకోనైనా తప్పుకోవాలనీ కాంగ్రెస్‌సభ్యులలో ప్రముఖుడయిన మహావీర్‌త్యాగి నేడు లోక్‌సభలో అన్నారు.

పార్టీకంటే తమకు దేశం ఎక్కువఅని, మనకన్నా ఇక్కడ ఈ మాట చెప్పి తీరవలసి వచ్చిందని ఆయన అన్నారు. ఈ విక్లిష్ట్యానికి ప్రధానమంత్రి మనస్తత్వం కారణమని కూడా ఆయన అన్నారు.

ఇటువంటి విషయంలో విధానాన్ని నిర్ణయించుకోనేటప్పుడు ఇతర దేశాలు ఏమనుకొంటాయోనన్న భయంతో వ్యవహరించరాదని ఆయన హెచ్చరించారు. సరిహద్దు ప్రాంతాలలో నివసించే ప్రజలకు సైనిక శిక్షణ ఇస్తే వారిలో ఆత్మస్థైర్యం కలిగించగలమనీ, మంజూరు అయిన మొత్తాలను ఖర్చు పెట్టకపోయారంటే అత్యవసరమైన రక్షణ ప్రాజెక్టులను అమలు జరుపకపోయినట్లేననీ, అటువంటిది ఎందుకు జరగాలనీ శ్రీ త్యాగి గట్టిగా అడిగారు.

ప్రస్తుత సంవత్సరపు బడ్జెట్‌కు సంబంధించిన అనుబంధ పద్దుల గ్రాంట్లపై జరిగిన చర్చలలో ఈ ప్రస్తావన వచ్చింది.

ఆర్థిక ఉపమంత్రి (శ్రీమతి తారకేశ్వరీ సిన్హా) చర్చకు జవాబుఇస్తూ, దేశరక్షణ అవసరాలేమిటో ప్రభుత్వం గ్రహించేవున్నదనీ, అవసరమైనదంతా చేస్తూనేవున్నదనీ అన్నారు. రక్షణ ప్రాజెక్టుల అమలు విషయంలో ఉత్పత్తి, నిర్మాణం వగైరాలు ముడి సరుకుపైనా, యంత్ర పరికరాలు లభించటంపైనా ఆధారపడి ఉంటాయనేది గ్రహించాలన్నారు.

సరిహద్దు ప్రాంతాల ప్రజలకు సైనిక శిక్షణ ఇస్తుంటే విషయాన్ని రక్షణమంత్రి తెలియజేస్తామన్నారు.

ఇతర అంశాల గురించి శ్రీమతి తారకేశ్వరిసిన్హా ఇచ్చిన జవాబు: వర్షకారుల పునరావాసం మహాయజ్ఞార్థం ఈ పద్దులలో కోరిన 75 కోట్లకు తోడు 64—65 సంవత్సరంలో 5 కోట్లు కేటాయించాము. వర్షకారులు మొదట్లో, వెనుకటి పరిస్థితి తిరిగి ఏర్పడుతుందనే ఆశతో ఈ సహాయం స్వీకరించటానికి ఇష్టపడినట్లు వారు కలిసి వస్తున్నారు. సిఫారసుచేసిన ఆహార సరఫరాలు కలకత్తాలో దొంగచాటుగా అమ్మబడినవనే ఆరోపణలకు ఆధారంలేదు. విమానాలమీదనుంచి ఆ పదార్థాలను విసిరి వేసినప్పుడు కొంత నష్టం కలగటం సహజం. అటువంటి నష్టం వాటాలు కొతానికిమించితే అంతకు బాధ్యతను కంట్రాక్టర్లకై పెట్టటమవుతుంది.

ఆహార వ్యవసాయశాఖకు సంబంధించిన పద్దులపై చర్చకు శ్రీ అన్నాసాహెబ్ షిండే సమాధానమిస్తూ, ఆహార ధాన్యాలను దిగుమతి చేయటానికీ, దేశంలో పేకరించటానికీ అయ్యే ఖర్చుల నిమిత్తం 25 కోట్లు కోరబడింది, ఇందులో 1962—63 లో గోధుమ, బియ్యం రవాణా ఖర్చులకింద వెళ్లినదానిలో 15 కోట్లు కూడా ఉన్నవనీ అన్నారు

చర్చానంతరం ఈ పద్దులక్రింద 179.11 కోట్ల రూపాయలను సభవారు మంజూరు చేశారు. ఇందుకు సంబంధించిన అప్రోప్రియేషన్ బిల్లును ఆమోదించారు.

ఇనుపగనుల కార్మికుల వేతనసంఘం: ప్రశ్నావళి

కలకత్తా, మార్చి 11: ఇనుప గనులలోను, మన్నపురాయి, డోలోమైట్ పరిశ్రమలలోను పనిచేస్తున్న కార్మికుల వేతనాలను గురించి నిర్ణయాలు చేయడానికిగాను నియమించబడిన వేతన సంఘాలు ప్రశ్నావళిని జారీ చేశాయి ఈ ప్రశ్నావళి పత్రాలను వీరు ఈ పరిశ్రమలలో పనిచేస్తున్నవారికీ, కార్మిక సంఘాలకు, రాష్ట్ర ప్రభుత్వాలకు, వాణిజ్యమండలులకు విశ్వవిద్యాలయాలకు అందజేశారు. ఈపరిశ్రమలలో ఆసక్తి ఉండి, ఈప్రశ్నావళిఅందనివారుఎవరన్నాఉంటే, వారు కలకత్తాలోని ఈ వేతనసంఘం కార్యాలయానికి వ్రాసి తెప్పించుకోవచ్చు.

ఈజిప్టులో ఎన్నికలు

కైరో, మార్చి 10: అరబ్ రిపబ్లిక్ (ఈజిప్టు) ప్రథమ పార్లమెంటు డెమొక్రటిక్ పార్లమెంటుకు నేడు ఎన్నికలు ప్రారంభమయ్యాయి.

ఈ ఎన్నికలలో 300 మంది సభ్యులు ఎన్నిక అవుతారు. 70 లక్షల మంది ఈజిప్షియన్లు వోటింగులో పాల్గొంటారు

ఈ కొత్త పార్లమెంటులో 50 శాతం స్థానాలు కార్మికులకు, రైతులకు కేటాయించబడినాయి ధనికులు ఎన్నికలలో పాల్గొనకుండా కొన్ని కట్టుదిట్టాలు చేయబడినాయి అట్లాగే అనితిపరులైన రాజకీయవేత్తలకు కూడా ఇందులో స్థానం లేకుండా చేయబడుతున్నది.

పాక్ ఇండొనీషియాల సమష్టి విన్యాసాలు

కరాచి, మార్చి 10. పాకిస్తాన్, ఇండోనీషియాలనౌకాబలం, విమాన బలాల సమష్టి విన్యాసాలకు అనుకూల్యాన్నిఇండోనీషియాసేనాని జనరల్ సుహర్తో ప్రకటించినట్లు డాన్ ఎగ్రెక్ ఒక గోష్ఠిని ప్రకటించింది.

పెక్ చంద్ సంఘం

నాల్గునెలలపాటు వ్యవధి పొడిగింపు

న్యూఢిల్లీ, మార్చి 11: మద్యనిషేధంపై పరిశీలన జరుపుతున్న పెక్‌చంద్ సంఘం పనిచేసికాలాన్ని ఇంకో నాల్గు నెలల పాటు పెంచినట్లు తెలియవస్తున్నది.

అయితే ఈ సంఘం తన నివేదిక మొదటి భాగాన్ని ఈ మాసాంతంలోగా సమర్పిస్తుంది. ఇందులో మద్యనిషేధంపై తీరు వివరించే ప్రధానమైన సిఫార్సులు వుంటాయి.

పోతే తమ పరిశీలన సందర్భంలో మద్య నిషేధ వ్యవహారాన్నిగూర్చిన ఇతరమైన అన్ని సంగతులు నివేదిక రెండో భాగంలో వివరించబడతాయి. ఈ భాగాన్ని ఈ సంఘం తర్వాత సమర్పిస్తుంది.

సత్యాగ్రహంపై ప్రభుత్వ ప్రకటన

46 మంది అరెస్టు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 10: 10.364 నాటికి ఈ దిగువ జిల్లాల్లో అదనపు భూమి మిగ్గు వ్యతిరేక సత్యాగ్రహం జరిగినట్టు ప్రభుత్వం ప్రకటన చేసింది.

అవి ఖమ్మం, నల్గొండ, వరంగల్లు, మెదక్, ఆదిలాబాదు, మహబూబ్‌నగర్, హైదరాబాదు, విశాఖపట్నం వార్డ్, తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి, గుంటూరు, కృష్ణా, నెల్లూరు, కర్నూలు, అనంతపూర్, చిత్తూరు, కడప.

సత్యాగ్రహులు మామూలు పద్ధతిని పూర్తిగేంపులు జరిపారు, ఆదికారులు ఆఫీసుల్లోనికి వెళ్ళకుండా అడ్డగించారు. భారత రక్షణ నిబంధనల ననుసరించి 46 మందిని అరెస్టుచేసి ఈ దిగువ స్థలాల్లో నిర్బంధంలో ఉంచారు.

కొత్తగూడెం—ఇద్దరు, ఎల్లందు—ఒకరు మధిర—5, ఖమ్మం—7, వరంగల్లు—6, జనగాన్—10, తణుకు—1, హిందుపూర్—5, మదనపల్లి—4.

జాతీయ సత్యాగ్రహ సమితి సత్యాగ్రహం వాలుగు కేంద్రాలలో కొనసాగింది. భారత రక్షణ నిబంధనల్రకింద 13 మంది అరెస్టు చేసి ఈ దిగువ ప్రాంతాలలో వారిని నిర్బంధంలో ఉంచారు.

పాతపట్నం—6, సరవన్నపేట—5, పాలకొండ—2.

దక్షిణాఫ్రికాలో ఖైదుల్లో జనాభా

కేపటౌన్, మార్చి 10: దక్షిణ ఆఫ్రికాలో 59885 మంది ఖైదు శిక్షలు అనుభవిస్తున్న వారు ఉన్నారు. వీరిలో 41599 మంది పురుషులు, 4900 మంది స్త్రీలు, అంతా ఆఫ్రికనులు. ఈ లెక్కలు జనవరి 31 నాటివి.

మూడుదశల కాంపోజిట్ రాకెట్ ప్రయోగం జయప్రదం

శాస్త్రజ్ఞులకృషికి రక్షణ ఉత్పత్తి మంత్రి జోహార్లు

బాలసోర్, మార్చి 11: ఎక్కువ ఎత్తుకుపోయే మూడుదశలకాంపోజిట్ రాకెట్‌ను రక్షణశాఖ పరిశోధన, అభివృద్ధిసంస్థవారు నేటి ఉదయం 11-30 కు చండిపూర్ సముద్రప్రాంతంలో జయప్రదంగా పరీక్ష చేశారు.

ఇటువంటి పరీక్ష జరగడం దేశంలో ఇదే మొదలు. ఈ ప్రయోగాన్ని రక్షణ ఉత్పత్తి మంత్రి శ్రీ రఘురామయ్య, రక్షణశాఖ సలహాదారుడు డా. నూరిఖరంగనంలు, ఆయుధ విభాగం డైరెక్టరు బ్రిగేడియర్ జి. ఆర్. కాంఖన్, ఎయిర్ కమ్మడోర్ వి. గణేశన్‌లు తిలకించారు.

ఈ రాకెట్‌ను ప్రయోగించగానే అది నీలం నింగిలోనికి తెల్లనిమంటను క్రక్కుతూ దూసుకుపోయింది. ఆకాశంలోనికి గమనాన్ని ప్రారంభించిన దగ్గరనుంచి అంతర్జాతంయ్యేదాకా శంటికి శన్నిమ్నూనే వుంది. ఇది ఎంతో జటిలంలో జరిగినదేనుకు. రెండవదశలోని గమనధ్వని మందంగా వెవులకు పోకింది. ఈ రాకెట్ 17 మైళ్లు పైకిపోయింది.

ఈ రాకెట్‌కు సంబంధించిన మొదటి రెండు దశల భాగాలకు సమకూర్చి భారతీయులు స్వంతశక్తితో జరుపబడినాయి. మూడో దశలో విదేశి ఎయిర్‌క్రాఫ్ట్ రాకెట్‌ను ఉపయోగించారు. ఇప్పుడు దీనివినిగూడా దేశంలోనే నిర్మిస్తున్నారు.

నిరుడు మే లో రక్షణశాఖశాస్త్రజ్ఞులు హైదరాబాదులో రెండుదశల రాకెట్‌ను టాంకుల నిర్వహణక పరికరాన్ని పరీక్షించారు. దూరగామి రాకెట్‌ల నిర్మాణంకోసం ఈ కృషి, ఈ ప్రయోగాలు జరుగుతున్నాయి.

రక్షణ ఉత్పత్తిమంత్రి శ్రీ రఘురామయ్య ఈ జరిగిన ప్రయోగాన్ని ఎంతగానో ప్రశంసించారు. భారతదేశంలో రాకెట్ నిర్మాణకృషి, ఎంక్వాస్రిక్స్ అభివృద్ధికి వేడు పర్వదినం అన్నారు. ఈ రెండు రంగాలలోను రక్షణ శాస్త్రజ్ఞులు సాధించిన అభివృద్ధికి ఇది తార్కాణం అన్నారు.

హింద్యాసదీరచనలో తెలుగు ఉద్యోగికి బహుమతి

న్యూఢిల్లీ, మార్చి 11: రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా, కేంద్ర కార్యదర్శులాయన హిందీ పరిషత్తు నిర్వహించిన హిందీ వ్యాస రచన పోటీలో ఝార్సీలో పని చేస్తున్నతెలుగు ఉద్యోగి శ్రీ బి. ఆర్. శాస్త్రికి ఉత్తమ హిందీ రచయితగా బహుమతి లభించింది.

తిరుచిరాపల్లిలో పని చేస్తున్న కుమారి యు. నరోజ (మలయాళం)కూడా, ఢిల్లీలో పని చేస్తున్న శ్రీ జి. వి. కొండావే (మరాఠీ) ద్వితీయ బహుమతి, జబల్పూర్‌లో పని చేస్తున్న శ్రీ బి. ఎల్. జోషి (గుజరాతీ)కి తృతీయ బహుమతి లభించాయి.

ప్రథమ బహుమతి పొందిన వారికి రూ 101లూ, ద్వితీయ బహుమతి పొందిన వారికి రూ 51లూ, తృతీయ బహుమతి పొందిన వారికి రూ 31లూ ఇస్తారు.

కేంద్ర కార్యదర్శులాయ హిందీ పరిషత్తు దేశంలో 90 కేంద్రాలలో ఈ హిందీ వ్యాస పోటీని నిర్వహించింది. 600 మందికి పైగా ప్రభుత్వోద్యోగులు ఈ పోటీలో పాల్గొన్నారు.

అర్థిక సహకారంతో యుగోస్లావ్ ఆసక్తి

లక్నో, మార్చి 11: భారతదేశంతో ఆర్థిక సహకారాన్ని విస్తరించుకోవాలని యుగోస్లావియా అధికమైన ఆసక్తితో వ్యవహరిస్తున్నట్లు యుగోస్లావ్ రాయబారి డా. రాడివోజ్ ఉవలక్ నేడు ఇచ్చట మాట్లాడుతూ అన్నారు. నౌకానిర్మాణ పరిశ్రమలో భారత్‌తో కలిసి పనిచెయ్యాలని తమ దేశానికి ఉన్నట్లు తెలియజెప్పారు.

ట్రాక్టర్ పరికరాలఉత్పత్తిలో ఈ ఉభయ దేశాలు కలిసి పనిచెయ్యాలని తాము కుతూహల పడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

"భారతదేశం యుగోస్లావియాలో తయారవుతున్న రకం ట్రాక్టర్లనే వాడుతున్నది. అందువల్ల ఆ ట్రాక్టర్లకు పనికివచ్చే కొన్ని సామానులను భారతదేశము, కొన్ని సామానులను యుగోస్లావియా ఉత్పత్తి చేసుకోవచ్చు" అన్నారు.

భారత స్త్రీల పురోగమనం: డాక్టర్ బార్బరా ప్రశంస

మద్రాసు, మార్చి 11: 1959 లో తాము మొదటి సారి ఢిల్లీని సందర్శించినప్పటికి, ఇప్పటికి భారత స్త్రీలు ఎంతో పురోగమించారని జాన్‌లోని విశ్వవిద్యాలయ స్త్రీల సమాఖ్య అధ్యక్షురాలు డాక్టర్ శ్రీమతి బార్బరా మూట్జ్ సెనిన్ నిన్న ఇచ్చట ప్రశంసించారు.

ఈ సందర్భంలో ఆమె విదేశాంగశాఖ సహాయమంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ ప్రతిభా విశేషాలకు జోహార్లు అర్పించారు.

మద్రాసు విశ్వవిద్యాలయ మహిళాసంఘం వారు నిన్న సాయంత్రం 6 గంటలకు క్వీన్ మేరీ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ బార్బరా ప్రసంగించారు. శ్రీమతి తారాచెరియన్ అధ్యక్షత వహించారు.

డాక్టర్ బార్బరా జర్మనీ మహిళలను గూర్చి ప్రస్తావిస్తూ, వారు అనేక రంగాలలో పని చేస్తున్నారని తెల్పారు. పశ్చిమ జర్మనీ ఆరోగ్యమంత్రిగూర్చి ఆమె ప్రస్తావించారు కొద్దిమంది అయినప్పటికీ వ్యాపార రంగంలో పని చేస్తున్న స్త్రీలు కూడా ఉన్నారని ఆమె తెల్పారు.

మహిళల అభ్యుదయానికి తమ సంఘం చేస్తున్న కృషినిగూర్చి ప్రస్తావించారు. ఉభయ జర్మనీల విలీనంకోసం వోట్లుగా కృషి చేయవలసి ఉంటుందని ఆమె అన్నారు. బర్లిన్ గోడను కూలు, అనే ఉపన్యాసం దీన మయ గాథలను ఆమె వివరించారు.

ప్రారంభంలో డాక్టర్ బార్బరాకు శ్రీమతి తారాచెరియన్‌కు పూలమాలలు సమర్పించారు. క్వీన్ మేరీ కళాశాల తరఫున ప్రిన్సిపాల్ మిస్ ఏ. ఆర్. బరావతి, సంఘం తరఫున అధ్యక్షురాలు శ్రీమతి డి. ఎల్. గోపాలరత్నం డాక్టర్ బార్బరాను ఆహ్వానించారు. శ్రీమతి తారాచెరియన్ డాక్టర్ బార్బరాను సభికులకు పరిచయం చేశారు. గౌరవ కార్యదర్శి కుమారి మైత్రేయి రామదురై వందన సమర్పణ కావించారు.

సమావేశానంతరం క్వీన్‌మేరీ కళాశాల విద్యార్థిని కుమారి ఏ. ఎస్. కల్పకం పది నిమిషాలపేపు డాక్టర్ బార్బరా సమక్షంలో భరతనాట్యాన్ని ప్రదర్శించారు.

అంతర్జాతీయ కార్మిక వ్యవస్థ

కేప్‌టౌన్, మార్చి 11: అంతర్జాతీయ కార్మిక వ్యవస్థనుంచి దక్షిణ ఆఫ్రికా తొలగిపోతోంది.

ఆ సంస్థనుంచి తమ సభ్యత్వాన్ని ఉపసంహరించడానికి దక్షిణ ఆఫ్రికా ప్రభుత్వం నిర్ణయించుకున్నట్లు కార్మికమంత్రి శ్రీ ఏ. ఇ. ట్రోయిప్ నేడు ప్రకటించారు.

నవరణ

హైదరాబాద్, మార్చి 11: మార్చి 12 వ తేదీ ఆంధ్రపత్రిక మొదటిపేజీ 3 వకాలంలో వరాకశీర్షికక్రింద "గ్రామీణ విద్యుత్తీకరణ క్రింద మూడో ప్రణాళిక లో 9 కోట్ల కేటాయించినా" అనులకు బదులు 'మైనరు ఇరిగేషన్'లు అని పడింది. ఈ మార్పుకు సవరించి కోరినట్లు [illegible]

నదీజలాల సమస్యలో రాష్ట్ర ప్రయోజనాలకు చేటు రానీయం

శాసన సభలో ఏ. సి. హామీ

హైదరాబాదు, మార్చి 11: నీటి పారుదల, విద్యుచ్ఛక్తిశాఖల మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి నదీ జలాల పంపకం సమస్యపై సభ్యులు వెలిబుచ్చిన భయాందోళనలను ప్రస్తావించి, రాష్ట్ర ప్రయోజనాలకు భంగకరంగా ఎలాంటి చర్య జరగకుండా చూస్తామని శాసన సభలో హామీ యిచ్చారు.

మంత్రి ఇంకా ఇలా అన్నారు:—అయితే ఒక్క ఈ విషయం మాత్రమే యథార్థం. తక్కువ ఖర్చుతో, నదీ జలాలను వినియోగించుకుని ఎక్కువ లాభాలు పొందడం విషయంలో మన రాష్ట్రంలో ఉన్నంత అవకాశం దేశంలో మరి ఏ ఇతర ప్రాంతంలో కూడా లేదు. ఇంతటి సారవంతమైన భూమి మరొకచోట కానరాదు. కాని కేంద్రానికి సంబంధించివారే అప్పుడప్పుడు కొందరు పుల్లలు పెడుతూ ఉంటారు. నిజానికి మనం ఇక్కడ పాజెక్టులు కావాలని అంటున్నామంటే, మనకు తిండికి లేకకాదు. వాస్తవానికి మనం అదనపు ధాన్యాన్ని ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నాం కూడా. మనం నిజానికి పథకాలు కావాలంటున్నామంటే దేశానికి లాభకరంగా ఉంటుంది. అందువల్ల ఏదో కేంద్రం మనపై కక్షకట్టు చేస్తుందనే భయం సభ్యులకు అక్కరలేదు. ఒకవేళ కక్షకట్టువేస్తే దానిని తీసి మంచినీళ్లపెట్టి సరిగా చూచేట్లుచేస్తాం.

విద్యుచ్ఛక్తి విషయంలో ప్రభుత్వ చిత్తుకలమ సభ్యులు సానుభూతితో చూడాలని కోరుతున్నాను. అనంతపూర్ పర్కిల్‌లో 4271 బావులవారు విద్యుచ్ఛక్తిని వినియోగించుకోనలేదు. వాని ప్రక్కనే వ్రంగాలుపాతి అప్పు ఏర్పడం చేశాం. అయినా వినియోగించుకోనలేదు. దానివల్ల 15 కె. వా. విద్యుచ్ఛక్తి పోయింది.

తర్వాత ఆంధ్రలోకంటే, తెలంగాణాలో విద్యుచ్ఛక్తి విషయంలో అభివృద్ధి చూపుతున్నారన్న విమర్శను ప్రస్తావించి శ్రీ సుబ్బారెడ్డి మూడవ ప్రణాళికలో ఆంధ్రలో రు. 786.79 లక్షల ఖర్చుపెట్టి తెలంగాణాలో రు. 862.12 లక్షలు ఖర్చు పెట్టామని అన్నారు. అంతువల్ల తెలియకుండా ప్రచార దృష్టితో మాట్లాడవద్దని ఆయన సభ్యులను హెచ్చరించారు.

శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి చర్చకు జవాబు ఇస్తూ, ఇలా అన్నారు:—"గత మూడు రోజులు జరిగిన చర్చలో దాదాపు 49 మంది సభ్యులు పాల్గొన్నారు. చర్చ హుందాగా జరిపినందుకు సభ్యులకు కృతజ్ఞత తెలియజేస్తున్నాను. నా జవాబులో మొదట విద్యుచ్ఛక్తి విషయం ప్రస్తావించదలచను. పాలమూరు సభ్యులు గ్రామీణ విద్యుచ్ఛక్తి పథకాల విషయమై శ్రద్ధ వహించాలని చెప్పారు. వాస్తవానికి ఈ పద్దు క్రింద మూడవ ప్రణాళికలో రు. 9 కోట్లు కేటాయించినా, ఖర్చు రు. 14 కోట్లకు మించింది. అయినా ప్రజలకు ఇది తృప్తి కలిగించ లేదని నాకు తెలుసు. మొట్టమొదట విద్యుచ్ఛక్తి పలుకబడి గలవారికి మాత్రమే అభించింది. మొదట పెద్దా గ్రామాలలో విద్యుచ్ఛక్తి యిచ్చారు. కాని గత రెండు సంవత్సరాలుగా శ్రీ సంజీవ రెడ్డి ప్రభుత్వంలో, డెల్టా కాని ప్రాంతాలలో బావులతో వ్యవసాయం చేసుకునే వారికి మొదటి ప్రాధాన్యత యివ్వాలని నిర్ణయం జరిగింది. ఇది విద్యుచ్ఛక్తి బోర్డువారు కూడా అంగీకరించారు. కొంత వరకు పని జరిగింది. లోపాలు లేవని కాదు. నా దృష్టికి తెస్తే వివరిస్తాను. ఉదాహరణకు ఒకప్పుడు అటు, ఇటు రెండు గ్రామాలకు విద్యుచ్ఛక్తి యిచ్చి మధ్య ఉన్న గ్రామాన్ని వదలి వేశారని అన్నారు. ఇది మంచిది కాదు. వివరించి అవసరమైన చర్యలు తీసుకుంటాను.

"మూడవ ప్రణాళికలో విద్యుచ్ఛక్తి 180 మె.వా. కొరత ఉంటుందని అంచనా దీనిని పూడ్చుకోవటానికి పథకాలు చేస్తున్నాం. ఆర్.ఈ. ధర్మరాజ రామగుండంలో నెలకొల్పుతామన్న థర్మల్ పవర్ స్టేషన్ విషయమై ఈ నెలాఖరులోగా ఒడంబడిక జరుగుతుంది. ఈ పథకం వల్ల 200 మె. వా. విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతుంది. అలాగే కొత్త గూడెం, రామగుండంలో విద్యుచ్ఛక్తి కేంద్రాలు నెలకొల్పబడుతున్నాయి. పథకాలకి దూరదృష్టి లేదని కొందరు విమర్శించారు. అది సరి కాదు. అన్నీ ఆలోచించే పథకాలు చేస్తున్నాం. కాని అంతరాష్ట్ర వివాదాలవల్ల ఆలస్యం అయింది. ఉదాహరణకు ఎగువనీలేరు, దిగువనీలేరు ఉదంతం మనకు తెలుసు."

ఆ విషయమై శ్రీ సుబ్బారెడ్డి అంతరాష్ట్రాల ఒడంబడికకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని పార్టీలను సంప్రతించి ఏ విధంగా కృషి చేసినది వివరించారు.

శీతాలం విద్యుత్ ప్రాజెక్టుకు ఇంకా కేంద్రక అనుమోదం లభించలేదని, అయితే త్వరలో అది వస్తుందని ఆశిస్తున్నామని ఆయన అన్నారు. అనుమోదం రాలేదని ఇక్కడ పనులు ఏమీ ఆగలేదు. పనులు యధావిధిగా జరుగుతూనే ఉన్నాయి. మాజీ కేంద్ర మంత్రి శ్రీ పాపీ మహ్మద్ ఇబ్రహీమ్ పార్లమెంటులో చేసిన వాగ్దానాన్ని పురస్కరించుకునే మనం శీఘ్రంగా ప్రాజెక్టుపని ప్రారంభించాం. మాం ఎత్తు తగ్గుతుందనే భయం పడికి అవకాశంలేదు. ఎత్తు పరిస్థితులలోను ఎత్తు తగ్గడానికి మన ప్రభుత్వం అంగీకరించదు. అసలు నిజానికి కర్నూలు పట్టణం లేకపోయి నట్లయితే మాం ఎత్తు ఇంకా పెంచి ఉంచి ఉండే వాళ్లం కూడా అని శ్రీ ఏ.సి. వివరించారు.

వంతాయతీ పనులకు తుంగభద్ర, కృష్ణా తుల్యం రోజుల నిర్వహణలోకి వస్తున్నట్లు తమ వాటిని కాంట్రాక్టువారు తీసుకోవాలని సభ్యులు చేసిన సూచన అమోదించడం సాధ్యం కాదని శ్రీ ఏ.సి. అన్నారు. కాంట్రాక్టు పనులు తమ ఆధ్వర్యాన ఉన్న రహదార్లు సరిగా చూడలేక పోయినారు. అలాంటప్పుడు అదనపు బాధ్యత తీసుకుంటే ఏమి లాభం అని ఆయన ప్రశ్నించారు. రోడ్లపై తాకిడి ఎక్కువ అయిందని, పూర్వం అయిదు టన్నుల లారీలు ప్రయాణం చేస్తే, ఇప్పుడు పది టన్నుల లారీలు ప్రయాణం చేస్తున్నాయని, అందు వల్ల ముందుభాగ ఉన్న రోడ్లు, భాగు చేసే వరకు, కొత్త రోడ్లు నిర్మాణం చేపట్టరాదని తమ అభిప్రాయమని ఆయన వివరించారు. రోడ్ల అభివృద్ధికి కేంద్రం గ్రాంటు కూడా యిస్తామని అన్నదని ఆయన వెల్లడించారు. గోదావరిపై రోడ్డు—వంతెన 18 అడుగుల వెడల్పు గలది నిర్మించబడుతుందని, రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు అయ్యే ఖర్చులు తమవాటా పగం అంటే రు. 75 లక్షలు యిస్తున్నదని ఆయన వివరించారు. వంతెన వెడల్పు 22 అడుగులు చేస్తే, ఖర్చు డబ్బు పునాదులు కాక కొత్త పునాదులు వేయవలసి ఉంటుందని, ఖర్చుకూడా చాలా అధికంగా ఉంటుందని ఆయన అన్నారు.

భవనాల విషయమై ప్రస్తావిస్తూ మంత్రుల భవనాల మరమ్మతు, తదితర ఖర్చుల విషయమై ఇటీవలే నిబంధనలు తయారు చేశామని, ఒక్కొక్క ఇంటికీ రు. 1000 లకు మించి ఖర్చు చేయరాదని నిర్దేశించబడి ఉందని ఆయన వివరించారు.

ఆ సిమ్మట శ్రీ ఏ.సి. ఇరిగేషనుకు సంబంధించి సభ్యులు ప్రస్తావించిన విషయాలను పరిశీలించి నాగార్జున సాగర్ ప్రాజెక్టును అతి త్వరలోనే పూర్తి చేయాలని తాము విశ్వప్రయత్నం చేస్తున్నామని అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:— "పెద్ద ప్రాజెక్టులకు, చిన్న ప్రాజెక్టులకు మంత్రులే పోటీ పడుతున్నారని మంత్రులను విమర్శించడం ఒక సభ్యుడు. అది తప్పు. చిన్న ప్రాజెక్టులు అయితే కేవలం ఆ ప్రాంతాల ప్రయోజనాలకే లాభం చేకూరుతుంది. పెద్ద భారీ ప్రాజెక్టులు అయితే మొత్తం దేశమే లాభం పొందుతుంది. అందులో సందేహం లేదే లేదు. నాగార్జున సాగర్‌కు మన శక్తికి మించి సిటూ రు. 10 కోట్లు ఖర్చు పెడుతున్నాం. మూలిగే నక్కపై తాటి కాయ అన్నట్లు పక్కి కూడా కట్టాలంటున్నది కేంద్రం. మేము కట్టం, కట్టలేం అన్నాం. ఈ ప్రాజెక్టు మన శక్తికి మించినది. కనీసం వాటాగల ప్రణాళిక ప్రారంభం అయినైనా దీనిని జాతీయ ప్రాజెక్టుగా కేంద్రం పరిగణిస్తుందని నా నమ్మకం. ఈ ప్రాజెక్టు వల్ల 1966 లో 2 లక్షల ఎకరాలకు నీరు సరఫరా అవుతుందని అంచనాలున్నాం. దీనిని పూర్తిచేసే వరకే ఖర్చులు పెట్టాలి. ఇప్పుడు పునాదులు వేయవలసి ఉంటుంది. ఇప్పుడు పునాదులు వేయవలసి ఉంటుందని నా నమ్మకం. ఈ ప్రాజెక్టు మన శక్తికి మించినది. కనీసం వాటాగల ప్రణాళిక ప్రారంభం అయినైనా దీనిని జాతీయ ప్రాజెక్టుగా కేంద్రం పరిగణిస్తుందని నా నమ్మకం. ఈ ప్రాజెక్టు వల్ల 1966 లో 2 లక్షల ఎకరాలకు నీరు సరఫరా అవుతుందని అంచనాలున్నాం. దీనిని పూర్తిచేసే వరకే ఖర్చులు పెట్టాలి. ఇప్పుడు పునాదులు వేయవలసి ఉంటుందని, ఖర్చుకూడా చాలా అధికంగా ఉంటుందని ఆయన అన్నారు.

తర్వాత శ్రీ ఏ.సి. తెలుగుపాలు ప్రాజెక్టు విషయమై ప్రస్తావించి ఈ ప్రాజెక్టుకు ఎవరైనా ఎలా అభ్యంతరం పెట్టగలరో తమకు అర్థంకాని ఉన్నదన్నారు. "మన కన్న పిల్లలనే తీసివి పుట్టుకోవద్దు అంటానా చేసేది వస్తాయి. కాబట్టి తెలుగు విషయం, పంటల స్వభావం విషయం ప్రజలకి సంబంధం ఏమో అనిపించింది. బోర్డు చేసుకుంటే ఎంతటి పెద్ద వృక్షమైనా అరుకుతో వారు అక్కడ ఉన్నారు. అందు వల్ల వారి సాయం అంటే తెలిసిన వారిని ఒక సలహా సంఘంగా ప్రణాళిక సంఘం పెట్టి, బాగుంటుందని నా నమ్మకం.

ఇంత సంతోషకర విషయం, తీసివి ఒక పెద్ద చరిత్ర. అన్ని సర్దుకుని దీనికి ఒక రూపం వచ్చాక మళ్ళీ ప్రణాళిక సంఘం పేరే పెట్టింది. పొరపాటు కాని, సంతోషకరమని ఏదో ఒకటి ఇస్తాం అని వారు మనకు సలహా ఇచ్చారు. ఇది నాకు అర్థం కాలేదు. తెలంగాణాలో ఉన్న పొరపాటుకు, శ్రీకాకుళం జిల్లాలో ఉన్న సంతోషానికి ఎక్కడ సంబంధం ఉన్నదో దురూహ్యం. "గోకులాష్టమి, కిడ్నీ పర్సు సంతోషానికి ఎక్కడ సంబంధం ఉంటుంది? ఏమైనా ప్రణాళిక సంఘం వచ్చాక సంతోషానికి ఒక లక్ష రూపాయలు కేటాయిస్తాం. దీనిని మూడో ప్రణాళికలోనే అమలు చేస్తాం.



గంటల పంచాంగం

శ్రీ శోభకృతు సం॥ ఫాల్గుణ బహుళ చతుర్దశి

1964 సం॥ మార్చి 13 శుక్రవారం శు॥ చతుర్దశి వ. 9-21; శతభిషం వ. 2-9; వర్జ్యం రా. 8-16 ల 9-48 శు.

బ॥ అమావాస్య మార్చి 14 శనివారం శ॥ అమావాస్య ఉ. 7-44. విశ్వావసు క్రోధి సం॥ అధిక వైశాఖమాసం శుద్ధ పాడ్యమి తె. 5-39 వు. భా. వ. 1-7; వర్జ్యం రా. 10-9 ల 11-40 శు.

ఆంధ్రపత్రిక

ఇందు లేయవి యొవరించిన వారవర యభిప్రాయము తన మనంబునకుగు దా నొరులకు నవి పేయుకునికి వారాయలము వారమధర్మవక్షములు కిల్లన్. (మహాభారతము)

శ్రీ శోభకృతు సం॥ ఫాల్గుణ బహుళ చతుర్థి శుక్రవారం

ఆస్పత్రులు; వైద్యం

రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల అభివృద్ధికృషితో పోల్చి చూచినట్లయితే వైద్య ఆరోగ్య శాఖలను గురించి చెప్పకోతగింపేమీ కన్పించదు. ఈ శాఖపై ప్రభుత్వం పెడుతున్న ఖర్చు గత ఐదారు ఏళ్లలోనూ దాదాపు నాలుగింతలు పెరిగింది. అయినా ఆ పెరుగుదల ధనవ్యయంలోనే కాని వైద్య సౌకర్యాల విస్తరణలో కాదు. శ్రీ వై. శివరామప్రసాద్ ఈ శాఖలకు మంత్రి అయి ఇది మూడవఏడు. ఈ మూడేళ్లలోనూ కొత్త ఆస్పత్రులు ఏర్పడటంగాని, ఉన్న ఆస్పత్రులలో పడకలసంఖ్య పెరగడంగాని జరగలేదు. రెండు పంచవర్ష ప్రణాళికలు పూర్తి అయి మూడవ ప్రణాళికలో మూడేళ్లు గడచినా, ఇప్పటికింకా మన ఆస్పత్రులలో దామాషా న ప్రతి 20 వేల జనాభాకు ఒక్క పడక అయినా సరిగా లేదంటే రాష్ట్రంలో వైద్య సౌకర్యాల అభివృద్ధి ఏ తీరులో ఉన్నదీ ఊహించుకోవచ్చు.

మన రాష్ట్రంలో 6570 పడకలతో 15 బోధనా ఆస్పత్రులు, 11467 పడకలతో 17 జిల్లా ఆస్పత్రులు 1361 పడకలతో తాలూకా ఆస్పత్రులు ఉన్నవని, పడకల సంఖ్య పెంచడానికని జిల్లా ఆస్పత్రులకు 65.89 లక్షలు తాలూకా ఆస్పత్రులకు 72.37 లక్షలు కేటాయించబడినవని 1962లో శ్రీ శివరామప్రసాద్ చెప్పారు. 1963లోకూడా వారు దాదాపు ఇవే అంకెలు పల్లించడంచేత పడకలసంఖ్య పెరగలేదని స్పష్టమైంది; మరి కేటాయించిన డబ్బు ఎలా వినియోగమైందో తెలియదు. 1963లో ధనాభావంవల్ల జిల్లా తాలూకా ఆస్పత్రులలో మంచాలసంఖ్య పెంచడం సాధ్యంకాదని చెప్పినందువల్ల నిరుడు ఈ విషయంలో జరిగిన కృషి ఏమీ లేదనే అనుకోవాలి. తృతీయ ప్రణాళిక అంతానికి ప్రతిజిల్లా ఆస్పత్రిలోనూ మంచాలసంఖ్య 250 కి, ప్రతి తాలూకా ఆస్పత్రిలోనూ 30 కి పెంచుతామని మంత్రి మొన్న బడ్జెట్‌పద్దు ప్రతిపాదిస్తూ పునశ్చరణచేశారు. గత మూడేళ్ల అనుభవాన్నిబట్టి ఇది ఏ మాత్రం సాధ్యమవుతుందో చెప్పలేం.

ఇక వైద్యులకొఱత చూద్దామంటే ఇదికూడా ఇప్పట్లో తీరేట్లుగా లేదు. ఇప్పుడు రాష్ట్రంలో 8 కళాశాలల్లో 1040 మంది వైద్య పట్టభద్రులు తయారవుతున్నారు — కనుక ఈ ప్రణాళిక అంతానికి వైద్యులకొఱత తీరడమేగాక; మనకు కావలసిన దానికన్నా ఎక్కువమంది వైద్యులు ఉంటారని మంత్రి ఆశిస్తున్నారు. కాని అప్పటికి జనాభాకూడా 3.80 కోట్లకు పెరిగే అవకాశం ఉండటంచేత, మంత్రి ఆశాభావం ఫలించదని అనుకోవడంలో తప్పులేదు.

చికిత్సా సౌకర్యాలు పెంపొందించుకోలేకుండా వైద్యుల కొఱత గాకున్నా కనీస సంఖ్యమందులకొఱత అయినా తీరకుండా వైద్య ఆరోగ్యశాఖలకు ఇప్పుడు 10 కోట్లు ఖర్చు పెడుతున్నామని చెప్పి లాభమేమిటి? ఇంకా ఈ పరిస్థితులలో ప్రతి బ్లాక్‌కు ఒక ఆరోగ్యకేంద్రం, ప్రతి గ్రామానికి ఒక ఔషధాలయం పెడతారని నమ్మడమెలా?

ప్రతి పల్లెకు వైద్య సౌకర్యాలను కన్పించడంగాని ప్రతి పట్టణంలోనూ పెద్ద ఆస్పత్రి నిర్మించడంగాని ధనాభావంవల్ల సాధ్యంకాకపోవచ్చు. కాని ఇన్ని కోట్లు ఖర్చుపెడుతూ కూడా మరీ అవసరమైన ఒకటి రెండు చోట్లనైనా ఆస్పత్రుల నిర్మాణానికి ప్రభుత్వం పూనుకోకపోవడం శోచనీయం. ముఖ్యంగా విజయవాడ ఆస్పత్రి పట్ల ప్రభుత్వం అశ్రద్ధ తుంతవ్యంకాదు. శ్రీ వై. శివరామప్రసాద్ వైద్యశాఖ మంత్రి అయినవెంటనే విజయవాడ ఆస్పత్రి నిర్మాణమవుతుందని, తృతీయ ప్రణాళికలో చేర్చామని చెప్పారు. అంతక్రితం ఆ శాఖకు అధ్వర్యం వహించిన ఇద్దరు మంత్రులు అలాచెప్పి మాట నిలుపుకోలేకపోయినా, శ్రీ శివరామప్రసాద్ కృష్ణాజిల్లా వాసిఅయి, 20 లక్షలజనాభాగల ఆజిల్లాకు పెద్దఆస్పత్రిలేని లోపం స్వయంగా ఎరిగినవాడవటంచేత ఆయన హయాంలో ఆస్పత్రి నిర్మాణం తథ్యమని అంతా ఆశించారు. కాని గత మూడేళ్లలో ఆస్పత్రిపని అంగుళమైనా ముందుకు జరగలేదు. రు 10 లక్షలు ఖర్చుపెట్టి స్థలం సేకరించి బడ్జెట్‌లో 2½ లక్షలు కేటాయించికూడా పథకాన్ని వాయిదావేశారు. ప్రజలు ఐదు లక్షలు విరాళమిస్తే ఆస్పత్రి కడతామని, విరాళ సేకరణలో తాను శ్రద్ధవహిస్తామని నిరుడు మంత్రి చెప్పారు. విరాళాలు ఎంత వసూలైనవో తాను ఏ మాత్రం అందుకు కృషిచేశారో తెలియదు. మొన్న బడ్జెట్‌పద్దు ప్రతిపాదిస్తూ చేసిన ప్రసంగంలో ఆ ప్రస్తక్తి లేనేలేదు.

గుంటూరులో ఒక పెద్ద ఆస్పత్రి ఉన్నదని విజయవాడ ఆస్పత్రిని ప్రభుత్వం విరమించినట్లుగా కన్పిస్తోంది. ఇది ఎంత మాత్రం సమర్థనీయంకాదు. 17 లక్షల జనాభాగల జంట నగరాలలో 14 ఆస్పత్రులున్నప్పుడు 20 లక్షల జనాభాగల ఒకజిల్లాకు పెద్ద ఆస్పత్రి ఒక్కటైనా అవసరం కాదా? ప్రజలు విరాళా లివ్వలేకపోయినా ఒక ప్రధాన కేంద్రంలో ఆస్పత్రిని నిర్మించే బాధ్యత ప్రభుత్వంపై లేదా? ఎప్పటికప్పుడు ఏదో కారణాలతో ఈ పథకాన్ని వాయిదా వేయడం రాష్ట్రంలోని ఒక ప్రధానమైన జిల్లాప్రజలను అవమానించడమే అవుతుంది. విజయవాడ ఆస్పత్రి నిర్మాణ చరిత్ర ఈనాటిదికాదు; ఇంకా దీనిని కొనసాగించడం కూడా శ్రేయస్కరంకాదు.

రాజ్యసభలో బడ్జెట్‌పై చర్చ

సంతానం సూచనలు

న్యూఢిల్లీ, మార్చి 11: పన్ను విధించదగిన ఆదాయము, ఆస్తి పీటిని మదింపువేసేందుకు జాతీయ మదింపుసంఘం వుండాలని, దీని శాఖలు ప్రతిరాష్ట్రంలోను వుండాలని, నిన్న రాజ్యసభలో బడ్జెట్‌పై జరిగిన చర్చలో శ్రీ సంతానం సూచించారు. బడ్జెట్ ప్రతిపాదనలను ఆయనపూర్తిగా బలపరచారు. పన్నుల ఎగవేతను అరికట్టడానికి తాను సూచించిన సంఘం అవసరమన్నారు.

కమ్యూనిస్టు నాయకుడు శ్రీ పి. రామమూర్తి బడ్జెట్‌ను విమర్శిస్తూ అందులో సామ్యవాదం లేదని, స్వతంత్రపార్టీ వేదాంతం వున్నదని అన్నారు.

విదేశీ పెట్టుబడుల ఆకర్షణకు ఆర్థిక మంత్రి చేస్తున్న కృషిని శ్రీ దయాళ్‌జీ పటేల్ మెచ్చుకున్నారు. అయితే పన్నుల విధానంమాత్రం పెట్టుబడుల అభివృద్ధికి తగినట్లు లేదన్నారు.

విదేశీ పెట్టుబడుల ఆకర్షణ విధానాన్ని శ్రీ రామమూర్తి పూర్తిగా విమర్శించారు. డా. సీతారామానంద్ ఆ పెట్టుబడులను అదుపులో పెట్టాలన్నారు.

శ్రీ గోవిందరెడ్డి బ్యాంకులను జాతీయం చెయ్యాలని కోరారు.

రాష్ట్రాలకు అప్పులు ఇచ్చేందుకుగాను ఒక ప్రత్యేకసంస్థ ఏర్పాటవాలని శ్రీ సంతానం కోరారు. ఉత్పత్తి పనులకు మాత్రమే ఈ అప్పులు ఇవ్వాలన్నారు.

కౌలుదారీబిల్లు సెలెక్టు కమిటీ సమావేశం

హైదరాబాద్, మార్చి 11: ఆంధ్రప్రదేశ్ కౌలుదారీబిల్లు సమష్టి పరిశీలనసంఘం సమావేశము మార్చి 25 వ పా 3 గంటలకు శాసనసభ, సమావేశమందిరంలో జరుగుతుంది.

రాజభవన్ వార్తలు

హైదరాబాద్, మార్చి 11: ఉదయం రాజభవన్‌లో గవర్నరు యుద్ధానంతర పేదల సహాయనిధి సంఘం సమావేశానికి అధ్యక్షత వహించారు.

కాశ్మీర్ సమస్య:

భద్రతామండలిలో మళ్లీ చర్చపట్ల రష్యా వైఖరి

కరాచీలో సోవియట్ రాయబారి వివరణ: మద్దతు సంపాదించడానికి భుట్టో న్యూయార్క్ ప్రయాణం

లాహోర్, మార్చి 11: కాశ్మీర్ సమస్యపై భద్రతా మండలిలో తిరిగి చర్చ ప్రారంభించేందుకు పాకిస్తాన్ చేసే ప్రయత్నంపట్ల సోవియట్ యూనియన్ వైఖరి, మండలిలో పాకిస్తాన్ తమ దేశంతోనూ, తదితర దేశాలతోనూ వ్యవహరించే పద్ధతిమీద ఆధారపడి ఉంటుందని పాకిస్తాన్‌లోని సోవియట్ రాయబారి శ్రీ ఎ. ఇ. వెస్టెర్నికో తెలియజేశారు.

శ్రీ వెస్టెర్నికో "ఆసియాలో సోవియేట్ విధానం" అన్న విషయమై గత రాత్రి పెషావర్‌లో ప్రసంగిస్తూ ఈ సూచన చేశారు.

సోవియెట్ యూనియన్ పీటో ప్రయోగించే అవకాశాన్ని గూర్చి వ్యాఖ్యానించవలసిందని కోరగా రాయబారి నిరాకరించారు. సోవియెట్ యూనియన్—పాకిస్తాన్ సంబంధాలు గత సంవత్సరం నుంచి అభివృద్ధి చెందుతున్నాయనీ, ఈ రెండు దేశాలు 'కొందరు అనుకుంటున్నదానికంటే శీఘ్రంగానే' మిత్ర దేశాలు కాగలవనీ, శ్రీ వెస్టెర్నికో చెప్పారు.

సోవియెట్ యూనియన్ పాకిస్తాన్‌పై తిరిగికోరటంలో, అమెరిక, బ్రిటన్‌ల తోనూ, తదితర దేశాలతోనూ పాకిస్తాన్ తనకున్న స్నేహ సంబంధాలను త్యజించాలని మాచించినట్లుగానే, సోవియెట్ యూనియన్ ఇతర దేశాలతో తనకున్న స్నేహ సంబంధాలను త్రెంచుకోవాలని పాకిస్తాన్ ఆశించరాదని కూడా ఆయన వివరించారు.

కరాచీ, మార్చి 11: కాశ్మీర్ సమస్య పరిష్కారం అవుతే తప్ప భారత్—పాకిస్తాన్ ఉపఖండంలో శాంతి ఉండదని పాకిస్తాన్ విదేశాంగమంత్రి శ్రీ జడ్ ఎ. భుట్టో నేడు ఇక్కడ హెచ్చరిక చేశారు.

భద్రతామండలిలో కాశ్మీర్ సమస్యపై తిరిగి చర్చ జరగాలని "పట్టుడి చేసేందుకు" లండన్ మీదుగా న్యూయార్క్‌కు బయలుదేరి వెళ్లేముందు ఇక్కడ విలేకరులతో అయిన ఒక విందులో మాట్లాడుతూ ఆయన ఈ హెచ్చరిక చేశారు. ఒక్కసారిగా, పాకిస్తాన్, చైనాల "జంట బెడద" ను ఎదుర్కోవలసి వస్తోందంటూ ప్రపంచానికి చెబుతున్నందుకు భారతదేశాన్ని శ్రీ భుట్టో నిందలించారు.

"ఇది మాకు అర్థంకాని అసాధారణమైన వాదం" అని ఆయన పేర్కొన్నారు.

పాకిస్తాన్ భారతదేశంమీద ఎన్నడూ దురాక్రమణ జరుపలేదనీ, భారతదేశమే ఎంత లేదన్నా పదుసార్లు దురాక్రమణ జరిపిందనీ, పాకిస్తాన్ విదేశాంగ మంత్రి చెప్పారు. అయితే ఇట్లా అనడంలో తమ ఉద్దేశ్య మేమిటో ఆయన వివరించలేదు.

పాకిస్తాన్ దురాక్రమణ చేస్తుందనీ భారత దేశం భయపడవలసిన పనిలేదనీ, 16 సంవత్సరాల క్రితం కాశ్మీర్ వివాదం ఉత్పన్నమైనప్పటినుంచి తమ దేశం దౌర్జన్యపూరితమైన పంథా అనుసరించలేదనీ శ్రీ భుట్టో అన్నారు.

కాశ్మీర్‌లో తన భూభాగంమీద భారత దురాక్రమణ జరిగిందంటూ భారతదేశం చేసిన ఆరోపణను "దుష్ప్రచారమ"నీ ఆయన వర్ణించారు.

పాకిస్తాన్ దురాక్రమణ జరుపుతున్న భయమే భారతదేశానికి ఉన్నట్లయితే, "జాత్యహంకార విధానాలను" అనుసరించేటంటే పాకిస్తాన్‌లో "గౌరవప్రదమైన పరిష్కారం" కుదుర్చుకొనటం మరింత అవసరమని ఆయన అన్నారు.

భారతదేశం "జాత్యహంకార ప్రేరితమైన దురాశలు" పెట్టుకున్నదనీ, "పచ్చి సామ్రాజ్యవాదం" విధానాలను అనుసరిస్తోందనీ కూడా ఆయన ఆరోపించారు.

"కాశ్మీర్ ప్రజలకు స్వేచ్ఛ లభించి, వారు పాకిస్తాన్‌లో ఉండే రోజు వచ్చి తీరుతుంది. పరిస్థితులు, కాలం మాకు అనుకూలంగా ఉన్నాయి." అని కూడా ఆయన ప్రకటించారు.

అంతకుముందు శ్రీ భుట్టో పాకిస్తాని వార్తాసంస్థ విలేకరితో మాట్లాడుతూ, భద్రతామండలిలో కాశ్మీర్ సమస్యపై చర్చ తిరిగి ప్రారంభం కావలసి ఉన్నదన్నారు. "సమావేశంలో భారతదేశానికి తగిన ప్రాతినిధ్యం ఉండకపోతే, ఆ విషయంతో మాకు నిమిత్తంకాదు" అని ఆయన అన్నారు.

అంతర్జాతీయ న్యాయశాస్త్రం దృష్ట్యా భారతదేశం "దోషిగా నిలుస్తోంద" నిచెబుతూ అది తప్పించుకు తిరుగుతున్న దేశమ" నీ, "తీర్పు వచ్చే రోజున ఎదుర్కొనడానికి ఇష్టపడటం లేద" నీ కూడా ఆయన ఆరోపించారు.

టాల్బాట్ - అయూబ్ మంతనాలు

లాహోర్, మార్చి 11: "పాకిస్తాన్—చైనా సంబంధాల అభివృద్ధి పట్ల అమెరికా ఆందోళన చెందుతున్న"ట్లు శ్రీ జార్జిబాల్ ఇటీవల సూచించిన దరిమిలా తాము అధ్యక్షుడు శ్రీ అయూబ్‌ఖాన్‌తో జరిపిన మంతనాలు సంతృప్తి కలిగించాయో లేదో తెల్పడానికి అమెరికా విదేశాంగశాఖ సహాయమంత్రి శ్రీ ఫిలిప్ టాల్బాట్ నేడు నిరాకరించారు.

శ్రీటాల్బాట్, పాకిస్తాన్ అధ్యక్షునితో 90 నిమిషాలసేపు సమాలోచనలు జరిపారు.

ఈ సందర్భంలో తాము ఏమాట చెప్పటం సముచితం కాదని ఆయన అన్నారు. శ్రీ అయూబ్‌ఖాన్‌తో తాము ఏ విషయాలను చర్చించింది తెల్పడానికి కూడా ఆయన ఇష్టపడలేదు. వాటిని వెల్లడించడం వివేకవంతమైన పని కాదన్నారు.

ఈ మంతనాలలో కాశ్మీర్ సమస్య ప్రస్తావన వచ్చిందా? అని ఆయనను ప్రత్యేకించి అడిగారు.

శ్రీ టాల్బాట్ నేటి మధ్యాహ్నం రావల్పిండికి బయలుదేరి వెళ్లారు. 14 వ తేదీ ఉదయం వరకూ రాజధానిలోనే ఉన్నా, తిరిగి తాము శ్రీ అయూబ్‌ను కలుసుకునే ఏర్పాటు ఏమీ లేదని ఆయన చెప్పారు. శ్రీ అయూబ్ రేపు ఉదయం రావల్పిండికి బయలుదేరి వెడతారు.

ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న రాజధాని ఇస్లాంబాద్‌లో అమెరికా రాయబారి కార్యాలయం కోసం ఎన్నికైన 32 ఎకరాల స్థలాన్ని శ్రీ టాల్బాట్ తనిఖీ చేస్తారు.

అంతకు మునుపు వగటపూట శ్రీటాల్బాట్ లాహోర్ విమానాశ్రయంలో పాక్ విదేశాంగ మంత్రి శ్రీ జడ్. ఎ. భుట్టోతో అరగంట సేపు మంతనాలు జరిపారు.

కాశ్మీర్ సమస్యపై పాకిస్తాన్ చేసిన ఫిర్యాదును కరిశీలించేందుకై భద్రతా మండలి సమావేశపరిచేందుకు ప్రయత్నించడానికి శ్రీ భుట్టో న్యూయార్క్ వెడుతూ, లాహోర్ మీదుగా కరాచీకి ప్రయాణమై ఇక్కడకు వచ్చారు.

భద్రతామండలి మరొకసారి సమావేశం కావాలని పాకిస్తాన్ ఎందుకు కోరుతున్నదో తాము అమెరికా అధికారికి వివరించామని శ్రీ భుట్టో ఆ తరువాత చెప్పారు.

ఈలోగా అమెరికా నైతికపరమైన సేనాని జనరల్ కర్టిస్ లీమే ఐదు రోజులపాటు పాకిస్తాన్‌లో ఉండి నేడు పెషావర్‌కు బయలుదేరి వెళ్లారు.

తక్కువ వ్యయంపై బొకారో నిర్మాణం

జమ్‌షెడ్‌పూర్, మార్చి 11: విదేశ సంస్థలు అందజేసిన అంచనాలకంటె ఎక్కువ వ్యయంపై బొకారో ఉక్కు కర్మాగారం నిర్మింపబడవచ్చునని, శీఘ్రంగా ఆశించినకంటే మామ ఉత్పత్తి చేయవచ్చునని డుర్గాపూర్ కంపెనీ ప్రతినిధి ఒకరన్నారు.

కంపెనీ కొత్త అంచనాలబట్టి బొకారో కర్మాగార నిర్మాణానికి 350 కోట్ల రూపాయల వ్యయమౌతుంది. ఐదు సంవత్సరాలలో 15 లక్షల టన్నుల ఉక్కు కడ్డీలు ఉత్పత్తి చెయ్య వీలవుతుంది. మరి 200 కోట్ల రూపాయల వ్యయంతో 40 లక్షల టన్నుల ఉత్పత్తి సాధ్యమవ. ఇంతకోటా ఉత్పత్తికి 18 సంవత్సరాల వ్యవధి కావాలని విదేశ కంపెనీలు పేర్కొన్నవి.

బ్రిటన్ అమెరికాలకు లిబియా అభ్యర్థన

ట్రిపోలీ, మార్చి 10: లిబియాలోవున్న బ్రిటన్, అమెరికా స్థావరాల భవిష్యత్తును గూర్చి మంతనాలను ప్రారంభించ వలసివచ్చిగా లిబియా ప్రభుత్వం ఆదేశాలను కోరింది.

ఈ విషయాన్ని లిబియన్ ప్రధాని నిన్న పార్లమెంటులో ప్రకటించారు.

ఆంధ్ర తెలంగాణాలమధ్య సంపూర్ణ సమన్వయం

ముఖ్యమంత్రి ఆశాభావం: ఆం. ప్ర. సహకారబ్యాంకు భవనానికి శంకుస్థాపన

హైదరాబాద్, మార్చి 11: దేశంలో, సార్వజనీన ప్రయోజన సాధనలో సహకారరంగము ఉపయుక్తమైన పాత్రను నిర్వహిస్తున్నదనీ, సహకారరంగము గ్రామీణ ప్రజలకు ఎక్కువ ఉపయోగముగా వుండాలనీ, భూస్వాములకోసంగా, రైతులకు సహకారమును సమముగా లభింపజేయాలని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అన్నారు.

రు 12 లక్షల ఖర్చుతో సహకార బ్యాంకుకు నిర్మిస్తున్న అయిదుఅంతస్తుల భవనమునకు మాజీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డి శంకుస్థాపన చేసినలుచాత మాట్లాడుతూ అయిదారేళ్ళ అలస్యమైనా రెండు సహకారబ్యాంకులువిలీనములయినందుకు సంజీవ రెడ్డి తమ సంతోషమును వెల్లడించారు.

విలీనమైన బ్యాంకు బాగా పనిచేస్తుందనీ, సహకారరంగములోనేగాక ఇతర రంగాలలోకూడా ఆంధ్ర, తెలింగాణాలమధ్య సంపూర్ణమైన సహకారము నిర్మాణగలదని మాజీ ముఖ్యమంత్రి చెప్పారు.

అంతకుముందు శ్రీ ఎన్. సంజీవరెడ్డి నూతన భవనమునకు శంకుస్థాపన చేస్తున్నందుకు సంతోషము వెల్లడించారు. సహకార బ్యాంకులు బాగా పనిచేస్తూంటే అర్థికముగా పనియుముచేయుటకు స్టేటుబ్యాంకుకు సంతోషముండదని చెప్పారు.

బ్యాంకు అధ్యక్షుడు శ్రీ దశరథరామరెడ్డి స్వాగతముచెప్పుతూ అనేకవిధాలుగా బ్యాంకుకు సహాయం చేస్తున్నందుకు సహకారసంస్థల రిజిస్ట్రారుకు, ప్రభుత్వ ప్రతినిధులకు కృతజ్ఞత తెలియజేశారు.

ఈ సూచన భవనములో 500 బాకర్లకు వీలుగా వేలమారిగా వుంటుందని, 8250 చదరపుటడుగులవుండే క్రింది అంతస్తులో బ్యాంకింగ్‌కు భాగము వుంటుందని శ్రీ దశరథ రామిరెడ్డి చెప్పారు వెల్లించబడిన మూలధనము రు 2 18 కోట్లు, రిజర్వులు రు 88 లక్షలు, నిర్వహణ పెట్టుబడి రు 23 కోట్లవరకు వుందని అయితే ఇది 25 కేంద్ర బ్యాంకులు, అనుబంధసంస్థల అవసరాలకు చాలదన్నారు

కొత్తకంపెనీల రిజిస్ట్రేషన్

హైదరాబాద్, మార్చి 11: 1956 సం॥ పు కంపెనీల చట్టము క్రమము 25 క్రింద లాభాపేక్షలేని ఒక సంఘము, రు 12 లక్షల అనుమతించబడిన మూలధనముతో కెండు ప్రైవేటులుకంపెనీలు ఫీ బదరవెలో రిజిస్టర్డు అయినాయి. ఒక పబ్లిక్ కంపెనీ పేరు కొట్టివేయబడింది.

శ్రీ ఎ. బలరామరెడ్డి కార్యక్రమం

హైదరాబాద్, మార్చి 11: వ్యవసాయ మంత్రి శ్రీ ఎ. బలరామరెడ్డి 16వ తేదీన తిరుపతి వెడతారు. మర్నాడు వ్యవసాయకళాశాలవుత్సవాలో పాల్గొని 16వ తిరిగి వస్తారు. 17 వ తేదీన వరంగల్లు వెడతారు. మన్నూరులో విమానాశ్రయమును తనిఖీ చేసి రాత్రికి తిరిగివస్తారు.

లేఖలు

పులివెందులలో బ్యాంకు సౌకర్యాలు

ఆర్యా,

కడపజిల్లాలో పులివెందుల తాలూకా కేంద్రము ఆంధ్రప్రదేశ్‌లో సంతలు బాగుగా జరుగు కేంద్రాలలో పులివెందుల ఒకటి. ప్రతి గురువారం జరుగు సంతలో లక్షల రూపాయలలో అన్ని రకాల వ్యాపారం జరుగుతుంది.

ఇటువంటి కేంద్రంలో సరిఅయిన బ్యాంకింగు సౌకర్యములేక అన్ని రకాల వాణిజ్యస్తులు చాలా యిబ్బంది పడుచున్నారు.

రాష్ట్రం అన్ని ప్రాంతాలనుండి ఇతర రాష్ట్రాలనుండి సరుకులు తెప్పించుకొనడానికి ఇచ్చుటకు విధమైన బ్యాంకులేక సుమారు 30 మైళ్ల దూరంలోనున్న ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, కదిరి వగయిరా చోట్లకు వెళ్లవలసివస్తున్నది. వ్యాపారస్తులు అనవసర ఖర్చులకు గురవుతున్నారు.

ప్రభుత్వంవారు "స్టేటు బ్యాంకు ఆఫ్ ఇండియా" బ్రాంచి ప్రారంభించవలయునని ఉన్నట్లు తెలియుచున్నది. ఈ ప్రయత్నం చాలా రోజులుగా జరుగుచున్నా ఇంతవరకు ఒక కొలికి రాకుండా ఉంది. కాన ప్రభుత్వం వ్యాపారస్థుల ఇబ్బందులను, ఇతర అవసరాలను గమనించి వెంటనే బ్యాంకు బ్రాంచి ప్రారంభించవలసినదనిగా పార్థిస్తున్నాను.

ఇతర షెడ్యూలు బ్యాంకు వారుకూడా ఇచ్చుట తమ బ్రాంచీలను ప్రారంభించిన మంచి వ్యాపారము జరుగుతుందని మనవి చేస్తున్నాను.

పులివెందుల, పి. వెంకట నారాయణ.

* * *

క్రిమి సంహారక మందులు

ఆర్యా!

'ఎన్‌డ్రిన్' మొదలగు క్రిమి సంహారక మందులు, చేలకు, బారు మళ్ళకు ఉపయోగించుచున్నారు. ఇవి అధిక పంటల ఉపయోగార్థము మాట ఎలా ఉన్నా వీనివలన అమాయిక ప్రజలు మత్యువాత పడుచున్నారు. (మందు చల్లింల) చేల నుంచి నీరు మళ్లించునపుడు అవి బోదులకు, చిన్న చెరువులకు వెళ్లును. ఈ నీరు ఇది వరకు త్రాగునటులే తెలియక, రైతులు, కూలీలు, మార్గాయాసారులు త్రాగి అకాల మృత్యువాత పడుచున్నారు. కనుక ప్రభుత్వము వారు క్రిమి సంహారక మందులను మనుష్యులకు వాని చేయునటువంటి వానిగానైనా సరే లేక, ఈ విషమందులు కలసినటుల తెలియుటకు ఈ మందులు కలిసినంత వరకు నీరు 'రంగుగా' ఉండునటుల, ఈ మందులకు ముదురైన రంగు పదార్థములు కలిపించవలయును. ఇది మానవ ధర్మమని ఎంచి ప్రభుత్వము వారు వెంటనే తగు చర్య తీసుకొన వలయును.

గరగుర్రు, కె. తిరుమలరావు.

* * *

వర్జీనియా పొగాకు ఉత్పత్తిదార్ల ఇక్కట్లు

ఆర్యా!

మన దేశమునకు అత్యవసరమైన విదేశీ మారకపు ద్రవ్యము సంపాదించి పెట్టు వ్యాపారపు పంటలలో ముఖ్యమైన వర్జీనియా పొగాకు ఆంధ్రరాష్ట్రపు పొరపంతమైన మెట్ట పొలములో ఎక్కువ భాగములో పొగచేయ బడుచుండుట మనవితము. వర్జీనియా పొగాకు పొగునకు మిగతా పైర్ల పొగునకు వలెగాక, వీరు వాటులుకు ముందు ఎరువులకు, ఆకు వలుచుటకు, కాల్చుట వగైరాలకు అత్యధిక శ్రమ, పెట్టుబడి కావలసి యుండును. కనుక ఎక్కువ మంది రైతులు సీజనులో డబ్బు లేక నూటికి నెలకు రు 6ం మండి రు 12 వరకు పెక్కు షరతులపై వడ్డీలకు అప్పులు తీసుకొనవలసి యుండును. ఇన్ని శ్రమల కోర్చి కష్టించి తీరా తన ఆకు అమ్మకమునకు వచ్చునప్పటికి మార్కెట్టులో ధర చాల తక్కువగా నున్న ఎడల రైతు అనేక కష్టములకు లోనై నిస్పృహ చెందును. ఆంధ్ర రాష్ట్రములో వర్జీనియా ఆకు కొనుగోలు ఎగుమతి ముఖ్యముగా ఐ. యల్. టి. డి (విదేశీ) కంపెనీ వగైరాలవారు చేయుచున్నారు. ఈ సంవత్సరము ప్రకృతి వుద్యాన పొగాకు పంట ఆకు రంగు బాగుగా వచ్చుట చూచి రైతు ఎంతో ఆశ పెట్టుకున్నాడు. కాని మార్కెట్టులోని (బహుశా ఉద్దేశ్య పూర్వకముగా సృష్టించిన) మందకొడితనము, అమిత తక్కువగా రేటు చూచి రైతుకు వెన్నులముక విరిగినట్లయింది. ఖర్చులు గూడ వచ్చునట్లు లేదు. ఎక్కువ మంది అప్పుల పాలగునట్లున్నారు. కనుక తమ 'వ్రతికా' ముఖమున ప్రభుత్వమునకు, రైతు శ్రేయోభిలాషులకును, ఈ అత్యవసర పరిస్థితిని గమనించి ధర గిట్టుబాటు స్థాయిలో ఉండునట్లు చూడవలసినదిగా, అందుమూలమున, కంపెనీలు తమ వ్యాపారపు ఎత్తులతో ఉత్పత్తిదారులకును వినియోగదారులకు మధ్య విపరీతపు లాభాలు పొందకుండునట్లు చూడ వలసినదిగా వినతి చేయుచున్నాను.

(రామలింగాపురం) పూనాటి రామచార్లు.

* * *

మంటాడ - శ్రీకాకుళం రోడ్డు

ఆర్యా,

కృష్ణా జిల్లాలోని ముఖ్యమైన రహదారి— "బందరు—హైదరాబాద్" రోడ్డు నుండి, మంటాడ వద్ద వీలి వచ్చిన కంకర రోడ్డు, కపిలేశ్వరపురం వీరంకిలాకు కృష్ణాపురం గ్రామముల మీదుగా చోరగురి గ్రామం వరకు తొమ్మిది మైళ్ళు వచ్చి ఆగినది. అప్పటినుండి శ్రీరంగపురం, లంకపల్లి గ్రామములమీదుగా శ్రీకాకుళం వరకు అయిదు మైళ్ల మట్టి రోడ్డు గలదు. ఈ రోడ్డుపై కంకర వేయించి, విజయవాడ గన్నవరం, గుడివాడ, ఆ మండి జిల్లాలు వరుచు ఏర్పాటు చేయించవలసినదిగా కోరుచూ ఇన్నటి గ్రామస్థు లనేక అర్జీలను జిల్లా అధికారులకు పంపుకొనియుండిరి.

14—12—58 నాటి "ఆంధ్ర పత్రిక"లో ఈ రోడ్డు దుస్థితిని గురించి ప్రచురించిరి. అప్పుడు ఆంధ్రప్రభుత్వ అదేశాసారం, 3—2—59 తేదీన ఫీల్డ్ ఇంజనీరు శ్రీ దురాపీగారు ఈ జిల్లా హైవేస్ యింజనీరుగారిని, ఈ రోడ్డును మంచి స్థితిలోకి తీసుకురావలె నవడి పుత్తర్వులు పంపిరి. పుయ్యూరు షుగర్ ఫాక్టరీకి వెళుతూ బండ్ల రద్దీ అధికమైనది. రోడ్డు పూర్తిగా చెడిపోయినది. జిల్లా రోడ్డువారు గాని, హైవేస్ ఇంజనీరుగాని తగు మరమ్మతులు చేయించలేదు! మరల ప్రజా అందోళన చేయుటయు, 29—3—62 నాటి 'ఆంధ్రపత్రిక' శీర్షికలో పుయ్యూరు ప్రాంతం రోడ్డును గురించి ప్రచురించుట జరిగినది. ఏదో స్వల్ప మరమ్మతులు చేయించినేకాని బస్సులు తిరుగు ఏర్పాటులేదు.

ఈ రోడ్డు కొన్ని శతాబ్దముల నాటిదనీ, ఆంధ్ర రాజుల రాజధాని నగరమైన శ్రీకాకుళం గొప్ప నగరముగా కూడలిగా విరాజిల్లినదని ఎల్లరూ ఎరిగిన విషయమే. నేడు ఈ ప్రాంతమున వరి, చెరకు, పసుపు, మిర్చి, ఆవరధాన్యాదులు మిక్కుటముగా పండుచున్నవి. వాటి రవాణాకు తగు రోడ్డును ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము వెంటనే వేయించి ప్రజలకు రవాణా సౌకర్యములు కలుగజేయవలసియున్నదని, ప్రభుత్వ ఆర్.టి.సి. బస్సులను నడపవలయునని మనవి చేయుచున్నాను.

(పోరగుడి) పాటిబండ్ల సామంతరావు, (ప్రెసిడెంటు, పట్టాభిసీతారామ సహకార సంఘము).

* * *

లైబ్రేరియన్ల వేతనాలు

ఆర్యా,

నగర పంచాయతీ సమితి అధ్వర్యంలో నడుపబడుచున్న సమితి లైబ్రరీలో, లైబ్రేరియన్లకు జీతాలు యివ్వడంలో ఆ పంచాయతీ అధికారు, పక్షపాతం చూపించడం జరిగింది.

లైబ్రరీ కోర్సులో శిక్షణపొంది, అనుభవం గల లైబ్రేరియన్లకు జీతము రూ30+25=55-పై నియమించడము, క్రింద పని చేయుచున్న లైబ్రరీ వర్కర్లకు రూ. 26+30=56 వేతనముపై నియమించ

ఆహారధాన్యాలలో ప్రభుత్వం వ్యాపారం

1962-63 లో 23.95 కోట్ల నష్టం: ఆడిట్ నివేదికలో వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 11: 1962-63 లో ప్రభుత్వం సాగించిన ఆహారధాన్యాల వ్యాపారంలో 23.95 కోట్ల రూపాయల నష్టం వచ్చినట్లు 1964 ఆడిట్ రిపోర్టు (సివిల్) లో పేర్కొనబడింది.

ఈ రిపోర్టును ఆర్థిక మంత్రి శ్రీ కృష్ణమాచారి నేడు పార్లమెంటుకు సమర్పించారు. ఇందులో ఇంకా పరిశీలించవలసిన విషయాలువెల్లడి చేయబడినాయి. నిత్యావసరవస్తువులు, మద్రాసు రాష్ట్రములో (1960—1961లో) దింపుతీసిన దిగుమతి గోధుమలను బస్తాలకు ఎత్తడంలో ఉపయోగించిన గన్నీ సంచీలను భర్తీగా పరుకులో నింపివున్న నష్టంలో 7.6 లక్షల రూపాయలు కలిసివచ్చి ఉండేదని ఈ రిపోర్టులో పేర్కొనబడింది.

రాష్ట్రాలలోను, కేంద్ర ప్రాంతాలలోను 1962—63లో రాబడి పన్ను కట్టిన జనం 1308854 మంది దాకా ఉన్నట్లు ప్రకటించబడింది. సంపద పన్ను మదింపుకు గుర్తించినవారు 31779 మంది దాకా ఉన్నారు. ఇంతకు ముందు సంవత్సరం రాబడి పన్ను చెల్లించిన వారి సంఖ్య 12 లక్షలు సంపద పన్ను పడిన జనం సంఖ్య 30828 మంది ఉన్నారు.

1962—63లో ఎస్టేటు డ్యూటీ 17,644 మంది మీద పడింది. 1961—62 లో ఈ పన్ను చెల్లించిన జనం 15496 మంది దాకా ఉన్నారు.

1963 సెప్టెంబరు 30నాటికి రాబడి పన్నులో గాని, సంపద పన్నులో గాని, తేలిన బకాయిలు రు 181 కోట్లుగా ఉన్నాయి.

రు. 4.40 కోటుదాకా పారు బాకీలు

1962—63 లో అనేకమైన కారణాలను పురస్కరించుకొని రాబడిపన్ను వసూళ్లలో రు. 4.40 కోట్లు పారు బాకీల్కింద కొట్టివేయబడినాయి. పన్ను కట్టవలసిన భారం భారత్‌ను వదలిపెట్టి వెళ్లడం గూడా ఈ కారణాలలో ఒకటి.

ఈ విషయం 1964 రివిన్యూ వసూళ్ల ఆడిట్ రిపోర్టులో వెల్లడి చేయబడింది. దీనిని ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారి పార్లమెంటుకు సమర్పించారు.

రాబడిపన్ను కట్టేవాళ్లు కొందరు తమ ఆదాయం తాలూకు యథార్థపు మొత్తాలను, పిక్కచ్చి మొత్తాలను చూపించకుండా దాచుదామని ప్రయత్నించి గూడా, రాబడిపన్ను డిపార్టుమెంటుకు సమర్పించిన రికార్డులలో ఆ మొత్తాలను ఉపహరించిన సందర్భాలు ఆడిట్ తనిఖీలో వచ్చాయి. కాని, పన్ను మదింపు ఉద్యోగులు మాత్రం ఈ దాగుడు మొత్తాలను కనిపెట్టలేక పోయినారు. పన్ను కట్టేవాళ్లు చూపించిన ఆంకెలు ఆధారంగానే పన్ను విధించారు. ఆ తర్వాత ఈ దోషాన్ని కనిపెట్టడం, తిరిగి కేసులను పునఃపరిశీలన చేయడం జరిగింది.

ఇదే ఆడిట్ వివరికలో కస్టమ్సు ఆదాయం తాలూకు వివరాలు గూడా సమీక్షించబడినాయి. 1963 అక్టోబరు 31 నాటికి వసూలుకాని మొత్తం 1.09 కోట్ల రూపాయలుదాకా ఉంది. ఇందులో 72.43 లక్షల మొత్తం ఒక సంవత్సరం నుంచి వసూలు కాకుండా నిల్చి ఉంది.

1962—63 లో కస్టమ్సు వసూళ్లు, ఇతరత్రా 10 శాతం ఈమధ్య వసూలైన మొత్తాలకన్నా ఎంతో అధికంగా ఉన్నాయి. యంత్రాల దిగుమతి, ఇంధన తైలాల దిగుమతి అధికం కావడంవల్ల ఈ ఆదాయం ఇట్లా పెరిగింది.

సమితికి రష్యా బకాయిలు

బ్రిటన్, అమెరికాల వ్యతిరేకోద్యమం

న్యూ యార్క్ సమితి, మార్చి 11: సమితి సర్వ ప్రతినిధి సభలో సోవియట్ యూనియన్‌కు గల వోటింగ్ హక్కు సమితి నిబంధనావళిలోని 19వ అధికరణం క్రింద ఈ ఏడు దానంతట అదే లుప్తమై పోతుందంటూ తాము చేస్తున్న వాదానికి బలం సమకూర్చుకునేందుకు అమెరికా, బ్రిటన్‌లు వివిధ మిత్ర రాజ్యాల రాజధానులలో దౌత్యరీత్యా పెద్ద యెత్తున ఉద్యమం ప్రారంభించ గలవని యిక్కడ అందుతున్న వార్తలు తెల్పుతున్నాయి.

కాంగోలో సమితి శాంతి సాధన చర్యలకు, ధనం చెల్లించడానికి సోవియట్ యూనియన్ నిరాకరించి, రెండు సంవత్సరాలకు పైగా బకాయిలు పెట్టినందున, సమితి నిబంధనావళిలోని 19వ అధికరణం క్రింద సర్వ ప్రతినిధి సభలో అది వోటు చేయకుండా అంక్ష విధించాలని సూచిస్తూ అమెరికా ఇదివరకే వివిధ మిత్ర దేశాల ప్రభుత్వాలకు నివేదికలు పంపిందని అభిజ్ఞవర్గాల వారు పేర్కొన్నారు.

సోవియట్ యూనియన్ కూడా తన వైఖరిని గూర్చి అపోహ కలుగకుండా చేయాలని ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది.

ఈ వ్యవహారం యూనిట్ రాజకీయంగా ఎంత తీవ్రమైనదిగా పరిగణించ బడుతోందంటే, అధ్యక్షుని ఎన్నికలు జరిగే వరకూ సమితి సర్వ ప్రతినిధి సభ సమావేశాన్ని వాయిదా వేయించాలని అమెరికా కోరడానికి ఒక కారణంగా చెబుతున్నారు.

సిబ్బంది అసమ్మతి

20-న ప్రదర్శనలు

హైదరాబాదు, మార్చి 11: రాష్ట్రంలోని దాదాపు 2½ లక్షల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు మార్చి 20 న రాష్ట్రవ్యాప్తముగా అసమ్మతి దినము పాటించదలచారు.

నాన్‌గెజిటెడ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు వెంపిన 8 సంఘాలకు ప్రాతినిధ్యము వహిస్తున్న సారథ్యసంఘం ఈ నిర్ణయం చేసింది

ఇటీవల కరవుభత్యమును రు 5 లు పెంచుతూ ప్రభుత్వము చేసిన నిర్ణయమువల్ల శీఘ్రఅసమ్మతిని తెలుపుటకు పరాపతి పరు 10 లు పెంచవలెనని వేతన సంఘాన్ని ఏర్పాటుచేయాలనే తమ కోర్కెను ప్రభుత్వ దృష్టికి తెచ్చుటకుగాను ముందు ఈనిర్ణయం జరిగింది ఆదివారాన విజిల్ రెండువారములో రాష్ట్రంఅంతటా ప్రదర్శనాలు జరుపదలచారు.

అమెరికా రాయబారికి నెమళ్లు బహూకరణ

వెంకటగిరి, మార్చి 11: అమెరికా రాయబారి శ్రీ చెస్టర్ బౌల్స్‌కు వెంకటగిరి యానాది పోస్టులు బాలురు సుప్రభాతసమాచకముగా నెమళ్లను సమర్పించుచున్నారు.

ఈ నెల 6వ తేదీన, అమెరికా రాయబారి తరపున ఇక్కడికి వచ్చిన మద్రాసులోని వైస్ కాన్సుల్ శ్రీ జేక్స్ ఇ. లీడర్‌కు యానాది పోస్టల్ బాలురుచే ఈ నెమళ్లను సమర్పించుకున్నారు. ఈసందర్భంగా శ్రీ లీడర్ మాట్లాడుతూ, భారత అమెరికాల మధ్యగల మైత్రికి ఈ బహుమతి సజీవ విస్తారమని, ఢిల్లీలో అమెరికా రాయబారి కార్యాలయంలో ఈ నెమళ్లను పెంచగలరని చెప్పారు.

బట్లర్-మెహతా సమావేశం

లండన్, మార్చి 10: భారత హైకమిషనర్ డాక్టర్ జీవరాజ్‌మెహతా బ్రిటిష్ విదేశాంగ మంత్రి శ్రీ రిచర్డ్ బట్లర్‌ను నేడిక్కడ కలుసుకొని కాశ్మీర్‌పై భద్రతా మండలిలో చర్చను భారత్ అభిలషించక పోవడానికిగల కారణాలను వివరించారు.

విజయవాడ, మార్చి 12 - రాష్ట్ర వ్యర్థ కారుల ద్వితీయ మహాసభ ఈనెల 31వ గుంటూరులో జరుగుతుంది పరిశ్రమల మంత్రి డాక్టర్. ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య మహాసభను ప్రారంభిస్తారు. శ్రీ కొట్టారి శ్రీరామమూర్తి (ఎం. ఎల్. ఏ.) సభకు అధ్యక్షత వహిస్తారు.



ఢిల్లీలో మార్చి 8వ తేదీన 11 వ సైనిక అశ్వప్రదర్శనంలో "బాన్"అనే అశ్వంపై ధాలారామ్ బలప్రదర్శనం జరిపినప్పటి చిత్రం.

ఆంధ్రలో పంచదార ఉత్పత్తి

హైదరాబాద్, మార్చి 11 - రాష్ట్రంలో 1962—63లో 1,73,000 టన్నుల పంచదార ఉత్పత్తి అయినట్లు వ్యవసాయ మంత్రి శ్రీ ఎ. బలరామరెడ్డి నేడు శాసన సభలో చెప్పారు.

శ్రీ పి. వి. రమణ ప్రశ్నకు సమాధానమిస్తూ దానిలోని ఈ సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వము 91,432 టన్నులు రాష్ట్రానికి కేటాయించినట్లు తెలియ జేశారు.

"1963—64కు 81,351 టన్నులు కేటాయించారు. 16,066 మెట్రిక్ టన్నులు ఇతర దేశాలకు ఎగుమతి అయింది ఇతర రాష్ట్రాలకు 42,219 టన్నులు రవాణా అయింది వెరసు ధరను హెచ్చించవలసిన పంచదార ధర కూడా హెచ్చింప బడింది అని వ్యవసాయ మంత్రి చెప్పారు.

సహకార పంచదార ఫాక్టరీలలో సహా రాష్ట్రంలోని అన్ని పంచదార ఫాక్టరీలకు వెరుకు ధరను భారత ప్రభుత్వము వారు నిర్ణయించారని 1963—64 లో ఫాక్టరీలు చెల్లించవలసిన వెరుకు ధర నిర్ణయించ బడిందని అని 1962—63 ధరలను పోలిస్తే ఎక్కువగా వున్నాయనీ మంత్రి తెలియ జేశారు.

రాజమండ్రి కాగితము మిల్లు నిర్వహణ

జాయంటు స్టాక్ కంపెనీ పరం చేయాలని ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాద్, మార్చి 11:

రాజమండ్రిలోని ప్రభుత్వ కాగితము మిల్లును, ప్రభుత్వానికి 33 1/3% వాటాలుండే జాయంటుస్టాకు కంపెనీపరం చేయాలని నేడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నిశ్చయించింది.

నేటి సాయంత్రం మంత్రిమండలి సమావేశానంతరము ప్రణాళిక సంఘం హాలులో సమావేశమైన మంత్రివర్గము ఈ నిర్ణయంచేసినట్లు అధికార ప్రతినిధి ఒకరు తెలియచేశారు. కాగితము పరిశ్రమలాంటి పరిశ్రమ ప్రభుత్వ రంగములోవుంటే కొన్ని సంవత్సరములదీ ఆర్థిక సహాయం లభించదని ప్రణాళికాసంఘం ఇందుకు కారణముగా చెప్పారు కాగితము ప్రభుత్వరంగము బాధితలోగాని, పారిశ్రామిక విధాన తీర్మానములోగాని చేర్చబడలేదు

గుడివాడలో అగ్నిప్రమాదం

దాదాపు 10 వేలదాకా నష్టం

(స్వకీయ విలేఖరి)

గుడివాడ, మార్చి 11: రాజేంద్రనగర్ కాలనీ సమీపంలో నివర్తి జనపక్కులపామి, 7 పూరిళ్ళు, మున్సిపల్ ఎలిమెంటరీస్కూలు (చెక్కసామాను, కార్డులతో సహా) అగ్ని ప్రమాదానికి లోనయ్యాయి. ఈ అగ్ని ప్రమాదమువల్ల సుమారు రు 10 వేల ఆస్తినష్టం సంభవించి వుంటుందని అంచనా.

జనపకట్టలపామి పాడవు 665 అడుగులు. వెడల్పు 18 అడుగులు అగ్ని ప్రమాదములో ఒక గేదెదూడ కాలిపోయింది. అగ్ని ప్రమాద సమాచార మందిన వెంటనే అగ్నిమాపకదళము వారు వెళ్లి, 6 గంటలపేపు శ్రమపడి మంటల ఆర్పారు.

బషీర్ బాబా

మధుర, మార్చి 10: సాయితత్వ ప్రచారకులు బషీర్‌బాబా మద్రాసునుంచి తిరువణ్ణామలై ఎక్స్‌ప్రెస్‌లో నిన్న ఉదయం ఇచ్చటికి రాగా శ్రీ సాయి భక్తసభ కార్యకర్తలు ఇతర అభిమానులు అనేక మంది మనంగా స్వాగతమిచ్చారు. 14వ తేదీ వరకు మత ధైవిక విషయాలపై సభలలో బాబా ప్రసంగించి, ఆ తరువాత త్రివేంద్రం ఎక్స్‌ప్రెస్‌లో మద్రాసుకు బయలుదేరుతారు. అచ్చట కొత్తగా సాయి మందిర నిర్మాణానికి శ్రీ బాబా కృషి సాగిస్తున్నారు.

తిరుకు, మార్చి 11: పాలమూరు, బ్రాహ్మణచెర్వు, సెమమంత్ల, పాలూరు, గ్రామాల నుండి వచ్చిన 12మంది శాసన సభ్యుడు శ్రీ దాట్ల, సూర్యనారాయణరావు నాయకత్వాన మొన్న సాయంత్రము యిక్కడ తాలూకా ఆఫీసువద్ద అదనపు భూమి కొనుక్కు వ్యతిరేకంగా సత్యాగ్రహం చేశారు. శ్రీ దాట్ల, సూర్యనారాయణరావుతో సహా 19మందిని సత్యాగ్రహులను పోలీసులు దేశరక్షణ చట్టం క్రింద అరెస్టు చేశారు.

పాక్ ఆరోపణలపట్ల భారత్ ఆశ్చర్యం

న్యూ ఢిల్లీ, మార్చి 10 భారత భూభాగంపై ఎగురుతున్న సైనిక విమానాలికి తప్పు సంకేతాలు రేడియో పాకిస్తాన్ ఇస్తున్నదంటూ భారత ప్రభుత్వం ఫిబ్రవరి 27 న పంపిన లేఖకు పాకిస్తాన్ ఇచ్చిన సమాధానం పట్ల భారత ప్రభుత్వం తన ఆశ్చర్యాన్ని వెల్లడించింది. భారత్‌కు విరోధమయిన ఉద్దేశాలున్నట్లు ఆ సమాధానంలో వర్ణించబడిందని, సైగా సమాధానం తీరుకూడా అసమర్థనకరంగా ఉన్నదని పేర్కొన్నది.

నేడు పాక్ డిప్యూటీ హైకమీషనరు ద్వారా అందజేసిన ఈ లేఖలో భారత ప్రభుత్వం పాకిస్తాన్ చేసిన ఆరోపణలు అసమంజసము, ఆధార రహితము అని వివరించింది

మలేషియా వ్యవహారం

సుకర్నో సూచన: టుంకు తిరస్కృతి

కౌలాలంపూర్, మార్చి 11: మలేషియా వ్యవహారం తిరిగి శాంతి మంతనాలు ప్రారంభము కావాలంటూ ఇండోనేషియా అధ్యక్షుడు డా. సుకర్నో చేసిన సూచనను మలేషియా ప్రధాని టుంకు అబ్దుల్ రహమాన్ తిరస్కరించారు.

సబాహ్, సారవాక్‌లనుంచి ఇండోనేషియా తన గెరిల్లాలను ఉపసంహరించేటంతవరకు ఇట్టి మంతనాలకు ఇక సావకాశంలేదని శ్రీ టుంకు నిశ్చయంచేశారు.

విజయవాడలో అస్పత్రి నిర్మాణం నిలుపుదల

కాకాని వెంకటరత్నం విమర్శ

(ఆంధ్ర పత్రిక విలేఖరి)

హైదరాబాద్, మార్చి 11: విజయవాడలో పది లక్షల రూపాయలు పెట్టి వంద యకరాలు కొన్నాక గూడా లక్షలాది పేదలకు ఉపయోగపడే అస్పత్రి, రాకుండా ఎందుకు నిలిచి పోయిందో తమకు అర్థం కావడములేదని విజయవాడ ఆసేవరికి దాని నొసట అట్టి వ్రాత వ్రాసిఉండేమోనని శ్రీ కాకాని వెంకటరత్నం ఇవాళ శాసన సభలో వైద్య, ఆరోగ్యశాఖల పద్దుపై మాట్లాడుతూ చెప్పారు. గుంటూరులో ఒక అస్పత్రి ఉండటే కారణమున, విజయవాడలో మరొక అస్పత్రి కూడ,దనే వాదము సరికాదన్నారు. గ్రామాల్లో గూడా వైద్య సౌకర్యాలను పెంచాలని, వైద్యులు లేకుండా ఆరోగ్యకేంద్రాలు పెట్టి లాభము లేదన్నారు.

ఈ పద్దుపై చర్చను డాక్టరు బి. మియల్. నారాయణ ప్రారంభిస్తూ వైద్య కళాశాలల్లో స్థానాలు పెంచడానికి తోడు పోషణ ప్రమాణాన్ని పెంచడానికి కృషి చేయాలని, ఇతరరాష్ట్రాలతో పోల్చితే అక్కడ ఉత్తీర్ణులైన వారి సంఖ్య తక్కువగా ఉందని, అక్కడ గూడా 96% ఎందుకు ఉత్తీర్ణులు కాగాడదని అడిగారు. సంతాన నిరోధ కార్యక్రమాన్ని అవలంబించే వైద్యులకు తగినంత పారితోషికము ఇవ్వాలని అన్నారు

శ్రీమతి రుక్మిణిదేవి సందల కొద్దీ రోగులు వెడకలు లేక ఉంటున్నారని వైద్య సౌకర్యాలు వృద్ధి చేయాలని కోరారు. వైద్యాలయాల్లో తగిన మందులు ఉంచాలన్నారు.

శ్రీ సి. డి. నాయుడు సెంచార శకటాలలో మందులు గ్రామాలకు తీసుకొని వెళ్లాలని చెప్పారు. శ్రీ యం. రామగోపాల రెడ్డి ఆదాయ వృద్ధికి తగినట్లు వైద్య సౌకర్యాలు వృద్ధి చేయాలన్నారు.

అంతటితో నేటి మధుపాడు ఉదయం 8½ కు వాయిదా పడింది.

శాసనమండలి ఎన్నికలు

మద్రాస్, మార్చి 10: మద్రాస్ శాసన మండలికి జరుగవలసిన ఎన్నికలకు ఈ క్రింది కార్యక్రమాన్ని నిర్ణయించారు: నామినేషనులు—మార్చి 16, పరిశీలన-మార్చి 18, ఉపసంహరణ—మార్చి 21, పోలింగ్—ఏప్రిల్ 11.

మద్రాస్‌జిల్లా పట్టభద్రుల నియోజక వర్గమునుండి ఇద్దరిని, సేలం — కోయంబత్తూరు — నీలగిరి, ఉత్తర అర్కాటు—దక్షిణ అర్కాట్; వంగల్పట్ స్థానిక సంస్థల నియోజకవర్గములనుండి చెంగల్పట్టు, మదురై, తిరునెల్వేలి, కోయంబత్తూరు — నీలగిరి స్థానికసంస్థల నియోజకవర్గములనుండి ఇద్దరేసి సభ్యులను ఎన్నుకోవలసివుంది.

త్రివేంద్రం, మార్చి 11: కేరళలో ఎడత్వా అనే చోట గ్రామస్తులకు, పోలీసు బృందానికి సంఘర్షణ జరిగిన సందర్భంలో ఒక హెడ్‌కాన్‌స్టేబులు నిర్బంధంలోకి తీసుకొనబడినట్లు, అతని మీద కేసు నమోదుచేయబడినట్లు, ముఖ్యమంత్రి శ్రీ శంకర్ నిన్న శాసన సభలో చెప్పారు.

అమెరికా బ్రిటన్ రాయబారి కార్యాలయాల విధ్వంసం

కాంబోడియా రాజధానిలో వేలాది ప్రజల ప్రతికూల ప్రదర్శనలు

నాంపెన్ (కాంబోడియా) మార్చి 11: అనేకవేలమంది కాంబోడియన్లు ఇవ్వాళ ఇక్కడి బ్రిటన్, అమెరికా రాయబారి కార్యాలయాల ముందు ప్రతికూల ప్రదర్శనలు జరిపారు.

'శ్వేత సిద్ధాంతులు తరలిపోవాలి' 'సామ్రాజ్యవాదులు నశించాలి' 'స్వేచ్ఛాప్రపంచం అంతరించాలి.' అని నినాదాలుచేస్తూ వారు కార్యాలయాలపై రాళ్లు రువ్వారు.

బ్రిటిష్ రాయబారి కార్యాలయం గేట్లు, తోరణులోపలికి వెళ్లి, వెనుకదొడ్డివైపాలా కార్లకు నిప్పుపెట్టారు. కనీసగదులలోకి పొరబడి కుర్చీలు సామానులను, కాగితాలను ధ్వంసంచేసి, చిందరవందరగా పారివేశారు.

అమెరికా రాయబారి కార్యాలయం మీది అమెరికన్ పతాకాన్ని దించి తగలబెట్టి కాంబోడియా పతాకము ఎగురవేశారు. కనీసగదులోని కాగితాలను వీధిలోకి విసిరివేశారు.

ఆ ప్రక్కనేవున్న ఒక చైనావారి అంగడి మీదకూడా పడి ధ్వంసంచేశారు. రెండుగంటల సేపు జరిగిన ఈ గొడవను పోలీసులు అదుపులో పెట్టలేకపోయినట్లు కనిపించింది. వారి లాఠీచార్జీలవల్ల వందలాంది ప్రదర్శకులకు దెబ్బలుమాత్రం తగిలాయి

కాంబోడియా రాజ్యాధినేత నరోడమ్ సీహనోక్ ఈ సంఘటనలను పురస్కరించుకుని ఈ రెండు దేశాల రాయబారులూ తమవెంట కోరారు. నష్టానికి పరిహారం ఇస్తామని తెలియజేశారు. బ్రిటన్, అమెరికా ప్రభుత్వాలు రెండూ ఈ సందర్భంలో కాంబోడియా ప్రభుత్వానికి తమ 'విశ్వాసం' తెలియజేశాయి.

ఇదిలా వుండగా, రాజ్యాధినేత సీహనోక్ కాంబోడియా తాటస్థ్యం గురించి వర్ణించేందుకు లోగడ తాము కోరిన నాలుగు రాజ్యాల సమావేశాన్ని నిరమించినట్లు ప్రకటించారు. (ఈ సమావేశంలో అమెరికా తాయ్‌లాండ్, దక్షిణ వియత్‌నామ్, కాంబోడియా పాల్గొనాలని ఆయన కోరివున్న సంగతి తెలిసిందే)

అమెరికా, దాని 'చేతిలోని కీలుబొమ్మలూ' ఈ విషయమై జనవరిలో 14 రాజ్యాల సమావేశం ఇంతలో జరగకుండా చేయటానికే ఈ సమావేశాన్ని ఒక సాధనంగా చేసుకో చూస్తున్నవని అందుచేతనే తాము ప్రతిపాదనను ఉపసంహరించుకోవలసివచ్చిందనీ ఆయన తెలిపారు.

ఈ తాము ఉత్తర వియత్నామ్, పెకింగ్‌లాంటి తాయ్‌లాండులతో సూటిగా వ్యవహరిస్తారని కూడా ఆయన అన్నారు.

అమెరికా దాని ఇమయాయిలపట్ల సీహనోక్ విధానానికి కాంబోడియా పార్లమెంటు నేడు సంపూర్ణ ఆమోదాన్ని ప్రకటించింది.

ఖట్మాండు, మార్చి 10: పూర్వపు ప్రధాన మంత్రిగా పని చేసివున్న థా కేపి. సింగ్‌సుపాల్ ప్రభుత్వం దాదాపు గృహ నిర్బంధంలో పెట్టింది. సంచారాతి రాజ్యవ్యవస్థను విమర్శిస్తే సహించేది లేదు ఒక ప్రకటన కూడా చేసింది.

సి.పి.ఐ. రాష్ట్ర కార్యవర్గ సమావేశం

హైదరాబాద్, మార్చి 11: సి.పి.ఐ. రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఈ నెల 14, 15 తేదీలలో జరుగుతుంది. ఈ సమావేశంలో పార్టీ సంస్థాగత పరిస్థితి, ఆర్థిక పరిస్థితి, ఎన్నికల సన్నాహాలు, ఇతర సమస్యలు చర్చకు వస్తాయి. ఈ సమావేశాలకు పార్టీ జాతీయ కార్యదర్శి శ్రీ పి. రామమూర్తి హాజరవుతారు.

శాసనసభలో ప్రశ్నోత్తరాలు:

ఆనావృష్టిప్రాంతాల అభివృద్ధికి ఆర్థిక సహాయం నిరాకరణ

హైదరాబాద్, మార్చి 11: రాష్ట్రంలో అనావృష్టి ప్రాంతాల అభివృద్ధికి ప్రయోగాత్మక పథకము అమలు చేయుటకు రాష్ట్ర ప్రణాళికకు అతీతముగా ఆర్థిక సహాయం చేయడానికి భారత ప్రభుత్వము నిరాకరించినట్లుప్రణాళికలమంత్రి డాక్టరు ఎం. చెన్నారెడ్డి నేడు శాసనసభలో శ్రీ డి. సీతారామయ్యకు చెప్పారు.

అయినప్పటికీ అనావృష్టి ప్రాంతాలలో ఇరిగేషన్ బావులను త్రవ్వుటకుగాను రైతులకు అప్పులు మంజూరుచేసే నిమిత్తము పెద్ద మొత్తాలు కేటాయించినట్లు తెలియజేశారు

ధరల సూచీకి అదనపు కేంద్రాలు

శ్రీ డి. సత్యనారాయణ ప్రశ్నకు సమాధానము ఇస్తూ 1960 సంవత్సరము ఆధారముగా అదనపు కేంద్రాలకు కొత్తగా ధరల సూచీని తయారు చేయవలసిందిగా గణాంకశాఖ డైరెక్టరును కోరినట్లు ప్రణాళిక మంత్రి చెప్పారు.

కొత్తగూడెంలో వాడకము వస్తువుల ధరలమీద గూర్చి ప్రాథమిక భోగట్టా సేకరణకు పనిమీద కార్మికవ్యవస్థ చర్య తీసుకుంటున్నదనీ, వచ్చే వెలమంది. ప్రత్యక్షముగా పని ప్రారంభము కాగలదని చెప్పారు.

ధరలమీద తయారీకి రాజమండ్రి, కాగజ్‌నగర్, షక్కర్‌నగర్, మరికొన్ని పట్టణాలు చేర్చబడినవన్నారు.

పట్టాలులేని బంజర్లపై పదిరెట్ల అపరాధం

పట్టాలులేకుండా ఆక్రమించుకున్న బంజరుభూములపై పదిరెట్లు అపరాధము విధించాలని పుత్తూరులు ఇచ్చినట్లు రెవిన్యూ మంత్రి శ్రీ యస్. రామచంద్రారెడ్డి శ్రీ పి. రాజగోపాల నాయుడుకు తెలియజేశారు.ఇంతకు పూర్వము ఇరవై రెట్లు విధించబడుతూ వున్నవి. తాజాపుత్రుల్ల వసూలయిన అప్పీలు అధికారులకు అయిదురెట్లు అపరాధము విధించే అధికారము వుందని చెప్పారు.

విశాఖపట్నం జిల్లా, నర్సాపురం గ్రామంలోని పాయకరావు చెర్వుక్రింది భూములు బంజర్లుగా సమోదు అయి వాయ వేదియదార్థ్యాగాదని, పట్టాలు ఇచ్చేవరకు అపరాధము విధించబడుతోందని మంత్రి అన్నారు. అయితే 1962—63 లో 20 రెట్లు విధించారనేది నిజముగాదని చెప్పారు.

ఏజన్సీలో న్యాయ కార్యకలాపాల విభజన

న్యాయశాఖామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేడు ఏజన్సీప్రాంతాల్లో న్యాయ కార్యకలాప విభజనమర్చి పరిశీలించి గ్రామ పంచాయతీలబిల్లు శాసనమయ్యేవరకు వాయిదా వేసినట్లు చెప్పారు

శ్రీ యస్. ప్రసాదరావు ప్రశ్నకు సమాధానము ఇస్తూ గ్రామపంచాయతీ చట్టములో న్యాయ పంచాయతీల ఏర్పాటుకు సంబంధించిన షరతు రాష్ట్రం అంతకు వర్తిస్తుందని మంత్రి చెప్పారు.

సంతానం సంఘం నివేదిక

శ్రీ బి. శ్రీరామమూర్తి ప్రశ్నకు సమాధానమిస్తూ కేంద్రము ఏర్పాటుచేసిన సంతానం సంఘం నివేదిక అందిందనీ, వారి సిఫార్సులు, మూసలు పరిశీలనలో వున్నాయని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వము తన అభిప్రాయాలను భారతప్రభుత్వానికి తెలుపు జేయలేదన్నారు

గ్రామ వైద్యుల పరీక్షలు

ఆరోగ్యమంత్రి శ్రీ శివరామప్రసాద్ మొదటిదశా పరీక్షలో ప్యాసుగాని గ్రామవైద్యులకు పరీక్షలను నిర్వహించేవిషయం ఆలోచనలోవున్నదని శ్రీ వాసిలాలకు తెలియజేశారు.

న్యూహాంప్‌షైర్ ప్రైమరీ ఎన్నిక

లాడ్జి విజయం

కన్‌కార్డ్, మార్చి 11 అమెరికా అధ్యక్ష పదవికోసం రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిని నిర్ణయించడంకోసంజరుగుతున్న ప్రైమరీఎన్నికలో ఒకదానిలో శ్రీ హెన్రీకాబట్ లాడ్జ్ ఆమోకుండా విజయం పొందారు.

శ్రీ లాడ్జ్ ప్రస్తుతం అమెరికాలో లేదు. దక్షిణ వియత్నాంలో అమెరికా రాయబారిగా వుంటున్నారు ఈ ప్రైమరీ ఎన్నికకు ఆయన తనపేరును గూడా సమోదు చేసుకోలేదు. అయినా న్యూ హాంప్‌షైర్ ప్రైమరీలో 23 వేలమంది జనం ఆయనకు ఓటువేశారు ఆయనపేరుమీద సమోదులే కుండానే ఇదే ప్రైమరీలో సెనెటర్ గోల్డ్‌వాటర్‌కు 16500 వోట్లు వచ్చాయి నెల్సన్ రాక్‌ఫెల్లర్‌కు 14500 వోట్లు వచ్చాయి.

గడ్డంపల్లిలో అగ్నిప్రమాదం

45 ఇళ్లు దగ్ధం

కొత్తగూడెం, మార్చి 11: గడ్డంపల్లి గ్రామంలోవున్న 47 పాకలలోను 45 అగ్నిప్రమాదానికి గురియైనట్లు బూర్గంపాడు పోలీసువారు తెలియజేస్తున్నారు.

ఈ ప్రమాదం గత శుక్రవారం జరిగింది

ఫోన్. 32866 స్థానికము: 1930 గ్రామ్: HAZARI

PHILIPS

వేసవికాలపుటిండ్లను తగ్గించుకోండి దయచేసి మా షోరూమ్‌నకు వచ్చి చూడండి

ఫిలిప్స్ ఫ్రిడ్జిడైర్ ఆటోమాటిక్ ఫ్యాన్స్, కూలర్ ఓరియంట్, ఉషా ఫ్యాన్స్, కూలర్ కూలర్ మరియు విజయ్ సీలింగ్ టేబిల్ ఫ్యాన్స్ మరియు ఇతర ఎలెక్ట్రికల్ పరికరములకు, దీపములకు

ఫిలిప్స్ ఫ్రిడ్జిడైర్స్‌కు ఆథరైజ్‌డ్ డీలర్స్.

జె. హజారీమల్ అండ్ కంపెనీ,

126, సైనప్పనాయుక్ వీధి, పి.బి. నెం 2830, మద్రాసు-3.

అమెరికా అధ్యక్షుడితో సంప్రతించకుండానే గవర్నర్ బదిలీ

సంజీవరెడ్డి వెల్లడి: రాష్ట్రానికి శ్రీ నగేశ్ సేవ: ముఖ్యమంత్రి ప్రశంస

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 11: ఆంధ్రప్రదేశ్ గవర్నర్ మార్పు విషయంలో ముఖ్యమంత్రితో సంప్రతించలేదని మాజీ ముఖ్యమంత్రి శ్రీ యస్. సంజీవరెడ్డి నిన్న శాసన సభ్యులకు చెప్పారు.

సమాధానంకోసము పశ్నకం వార్తాకోళ్వాల సభలో మాట్లాడుతూ, గవర్నర్ మార్పు విషయంలో ముందుగానే జరిగిపోయిన సంప్రదింపులను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎదుర్కోవలసి వచ్చిందని శ్రీ సంజీవరెడ్డి అన్నారు. ఈ సభకు గవర్నర్ శ్రీ నగేశ్, ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు కూడా హాజరయ్యారు.

జనరల్ శ్రీ యస్. ఎం. శ్రీ నగేశ్ ఆంధ్రప్రదేశ్‌కు చేసిన సేవను ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, శాసనసభ కాంగ్రెసు పార్టీ నాయకుడు శ్రీ వీలం సంజీవరెడ్డి ప్రశంసించారు. జనరల్ శ్రీ నగేశ్ మైసూరు గవర్నరుగా హైదరాబాద్‌నుంచి త్వరలో వెళ్లబోతున్నారని తెలుసుకోవడం రాష్ట్రప్రజలకు, ప్రభుత్వానికి విచారకరంగా వుందన్నారు.

సభకు గవర్నర్ శ్రీ నగేశ్ అధ్యక్షత వహించారు.

శ్రీ సంజీవరెడ్డి తమ ప్రసంగంలో ఇలా అన్నారు: నెండు వెంకట్రతిక కేంద్ర దేశీయాంగమంత్రి, గవర్నర్‌ను మార్చాలని విషయాన్ని నాకు మాచించారు. అప్పుడా ప్రతిపాదనను వేసుగట్టిగా వ్యతిరేకించాను. జనరల్ శ్రీ నగేష్ ప్రభుత్వానికే గాకుండా ప్రజలకుకూడా స్నేహితుడు, వేదాంతి, మార్గదర్శకుడనీ, ఆయన్ను ఇప్పుడు కదల్చవద్దని నేను కేంద్రానికి చెప్పాను.బహుశః ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రులు నిర్మొహమాటంగా, సూటిగా మాట్లాడేస్తారని కేంద్రము భావించి వుండవచ్చు. ముఖ్యమంత్రిని సంప్రతించకుండా కేంద్రము గవర్నర్‌ను మార్చివేశారు."

మూడున్నరకోట్ల ఆంధ్రుల శుభాకాంక్షలతో వెళ్లుతున్నారని గవర్నర్‌తో శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

అంతకుముందు ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఇలా అన్నారు:" జనరల్ శ్రీ నగేష్ గవర్నర్‌గా తమ విధులను సామర్థ్యముతోను, హుందాగాను, నిష్పక్షపాతితోను నిర్వహించారు. ఆం

రవాణా విమానాల నిర్మాణ కార్యక్రమంలో మాంద్యం

సివిల్ వర్క్సులో ఆలస్యాలే కారణం: అనుమతి లేకుండా తుపాకుల తయారీ: ఆడిట్ నివేదిక

న్యూఢిల్లీ, మార్చి 10: సివిల్‌వర్క్సులో ఆలస్యాల మూలంగా, విదేశీ సహకారంతో రవాణావిమానాల నిర్మాణ కార్యక్రమం ఎలా విలువ కోల్పోయిందీ రక్షణశాఖ ఆడిట్‌వల్ల తేలుతున్నది. ఈ సహకార వ్యవహారం 1959 జూలైలో జరిగింది. యంత్రాలు, పరికరాలు, మున్నగునాటి కొనుగోలుకు రు 10 కోట్లు మంజూరు విధులు మంజూరయినవి. రు 36 లక్షల విలువకు యంత్రాలు 1961-63 లోనే వచ్చినవి. అయితే పూర్తి యంత్రాల అమర్చుకు తగిన భవనాలులేక నిర్మాణకార్యక్రమం ప్రారంభం కాలేదు,

ఈ ఆడిట్ నివేదికను ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు లోక్‌సభ ముందు వుంచారు. నిరుటి సెప్టెంబరునాటి పరిస్థితి చర్చిస్తూ నివేదికలో ఇంకా ఇలా పేర్కొనబడింది.

"అప్పటికి తయారైవున్న వర్క్‌షాప్ భవనాలను కూడా వాడుకునే వీలులేకపోయింది. వాటి నిర్మాణంలో తీవ్రమయిన లోపాలుండడమే ఇందుకుకారణం. నిర్మాణ జాప్యం వల్ల 17 విమాన ఇంజన్లు—మరోకంపెనీ నన్నయి చేసినవి—పూర్తికాక అట్టేపెట్టవలసివచ్చింది. పోగా రెండు ఇంజన్లను మరో విమానానికి అమర్చారు."

"మరమ్మతు కావలసిన 204 విమానాలను గతమార్చిలో ఒక డిపోలో అలాగే వుంచారు. వాటి సంగతి చూసినవారు లేరు. 1961 లోను 1962 లోను రక్షణశాఖ నిర్ణయించినవాటిలో వగంమాత్రమే మరమ్మతు కాబడినవి. మరోడిపోలో సుమారు 150 వేం విమాన పరికరాల ముక్కలు మరమ్మతుగాకుండా 1962 డిసెంబరు 31 వ తేదీనాటికి పడివున్నవి. ఈ సామగ్రిలో చాలాభాగం 1950 లోనే డిపోకు జేరవున్నది."

"మరమ్మతులలో దీర్ఘకాలం ఆలస్యం కల్గి సామగ్రి ఇంకా దెబ్బతింటుంది. నిజానికి వాటిని పరిగా మరమ్మతుచేస్తే కొత్తవి కొనవలసిన అవసరం వుండదు, రెండుడిపోలలో కూడా విడిభాగాలు, తరిగి పోవ్వంది, లేనందున ఈ ఆలస్యాలు జరిగినట్లు చెపుతున్నారు."

"మాంసం, పిలు, భద్రపరచే సేవ్‌లను 4 వేలవరకు తయారు చేయడంలో ఆయుధ కర్మాగారాలు తప్పిదం చేశాయి. 1960 లో ఇవి ఒక్కొక్కటి రు. 41 లకు కొనవచ్చు. కాని ఆయుధ కర్మాగారాలలో వీటి తయారీ ఖర్చు రు 184 వంతున వుండినది. కనుక రు 4 లక్షలుపైగా వ్యర్థ అయింది."

పొరులు తుగిలిచే తుపాకి వంటి దానిని ఒక ఆయుధ కర్మాగారం 1957-58 లో రక్షణశాఖ అనుమతి లేకుండా తయారుచేయడం ప్రారంభించింది. ఒక్కొక్కదాని నిర్మాణ ఖర్చు రు 322 అంచనా వేశారు, కాని ఒక్కొక్కదానికి రు 1180 అవుతుంది. 1960-61లో దీని నిర్మాణం ఆపివేశారు. మొత్తం 95 మాత్రమే అప్పటికి తయారయాయి. వీటిలో 80 ఖర్చు అయిన అనుమతిలేకుండా రు 350 చొప్పున అమ్మకం చేయబడినవి. నష్టం, రు 66400 ఇంకా 12 అలాగే మిగిలివున్నాయి. మూడు ఏవరికో ఇచ్చివేశారు. రు 2 లక్షల విలువగల మెషీనుట్లు, పార్టింగులు విడిభాగాలు, వని లేకుండా పడివున్నవి."

"ఈ ఫ్యాక్టరీ 1960 లో ప్యాసెంజర్ ట్రక్కుల నిర్మాణం ఆపివేసింది. అప్పటికి 225 తయారు చేయబడినా వాటిలో 105 పూర్తికాలేదు. 20 ట్రక్కులు అమ్మకం కాకుండా విలువున్నాయి. ఈ పరికరంలో మొత్తం నష్టం రు 74 వేలు."

"ఒక ఆయుధ కర్మాగారం తన ఓవెన్ పార్ట్ వర్క్షాప్‌ను తిరిగి నిర్మించుకోవడానికి 8 ఏండ్లు పట్టింది. దీనిఖర్చు రు 31 లక్షలు. కర్మాగారం ఉత్పాదనశక్తి 28 వేం పోవడమే."

వ్యవసాయ పరిశోధనా సంస్థల కృషి దర్యాప్తు

ఎన్. జి. రంగా సూచన. అనుబంధ పద్దులపై చర్చ

న్యూఢిల్లీ, మార్చి 10: 1963-64 సాధారణ బడ్జెట్‌లో రు 179 కోట్ల 11 లక్షల అనుబంధ పద్దులపై లోక్‌సభ నేడు అసంపూర్తి చర్చ జరిపింది. ఇందులో రు. 34 కోట్ల 82 లక్షలు రెవెన్యూకు, రు 55.29 కోట్ల మూలధనానికి, మిగతా రు. 89 కోట్లు ఋణాలు-అడ్వాన్సులకు సంబంధించినవి.

శ్రీ పి. శి. వానుదేవనాయుడు (కమ్యూ) మాట్లాడుతూ ప్రీవర్సుల పేరుతో భారీ మొత్తాలను వృథా చేయించడంలో విజ్ఞత కనుపించదని చెప్పారు. అత్యవసరస్థితిలో తాత్కాలికంగానైనా వీటిని ఆపుచేయించి వుండవలసిందని అన్నారు. కొంతలో పథకం క్రింద పిల్లలకు పుస్తకాలు అచ్చువేయించే నిమిత్తం ఆస్ట్రేలియా ఇచ్చిన కాగితం దుర్వినియోగం చేయబడిందని ఆరోపించారు. శ్రీమతి లక్ష్మీకాంతమ్మ ప్రవంగిస్తూ దరల ఆదుపుకు చర్యలు తీసుకోవాలని కోరారు. వినియోగదారులవి క్రయ శాలలు విరివిగా నెలకొల్పాలని మాచించారు. పరిపాలనా వ్యవస్థ సంస్కరింపబడాలన్నారు. శ్రీ ఎన్.జి. రంగా మాట్లాడుతూ దిగుమతి చేసుకున్న ఆహారధాన్యాల పంపిణీకి సరియైన పథకం వున్నట్లు తోచడన్నారు. వ్యవసాయోత్పత్తి పథకాల అమలుకు మంజూరయిన మొత్తాలను కొన్ని రాష్ట్రాలు వాడుకోలేకపోతున్నవని చెప్పారు. వివిధ పరిశోధనా సంస్థలు ఎలా పనిచేస్తున్నవో పరిశీలించేందుకు ఒక సంఘాన్ని నియమించాలన్నారు. చిన్న నీటివనర్ల నిర్మాణానికి కేంద్రం నిధులు ఇచ్చినా, రాష్ట్రాలు నీటి సౌకర్యాలు ఎక్కువ చేయలేదని శ్రీ డి. ఎస్. పాటిల్ మాచించారు. శ్రీ విశ్రం ప్రసాద్ మాట్లాడుతుండగా సభ వాయిదా పడింది.

సోవియట్ పార్లమెంటరీ ప్రతినిధివర్గం సభ్యులు ఈ నెల 7 వ తేదీన శ్రీమతి ఇందిరాగాంధీని కలుసుకున్నప్పటి చిత్రం. శ్రీమతి ఇందిరాగాంధీతో కరచాలనం చేస్తున్నవారు సోవియట్ ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ బి. వి. స్పిరిడోనోవ్.

సన్న నూలు పైఎక్సయిజు సుంకం విధింపు

ఆంధ్ర చేనేతనాయకుల విజ్ఞప్తిపట్ల శ్రీ కామరాజ్ సానుభూతి

మద్రాస్, మార్చి 10: ప్రత్తి నూలు, రయాన్‌లపై ఎక్సయిజు సుంకం విధింపు గూర్చి సానుభూతితో పరిశీలించి కేంద్ర ఆర్థికమంత్రితో మాట్లాడుతానని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ చేనేత కాంగ్రెసు నాయకులు సమర్పించిన విజ్ఞప్తికి సమాధానముగా చెప్పినట్లు తెలుస్తోంది.

ఆంధ్ర చేనేత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ వగడకోటయ్య, ఆంధ్ర సహకార నూలుమిల్లు (గుంతకల్లు) అధ్యక్షుడు శ్రీ ఐ. వీరభద్రరావు, రాజమండ్రి సహకార నూలుమిల్లు అధ్యక్షుడు శ్రీ కె. రమాకాంతరావు కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజును వారి నివాసములో కలుసుకొని ప్రత్తినూలు, రయాన్‌పై ఎక్సయిజు సుంకము పెచ్చింపు గూర్చి విన్నవించారు.

చేనేతకు రక్షణలు అవసరమంటూ చెప్పుతూ లోగడ మినహాయించబడిన నూళ్లపై సుంకము విధించడము, సన్న నూళ్లపై సుంకాన్ని ద్విగుణము చేయడము దురదృష్టకరమని, నూళ్లపై ప్రస్తుతము విధించిన సుంకము 200 కి. గ్రా. జేలుకు రు. 50 ల వరకు పడుతుందని రాయబార వర్గము విజ్ఞప్తిలో తెలియజేశారు. ఇందువలన చేనేతకు మిల్లుల నుండి పోటీ ఎక్కువ కాగలదని ప్రత్తి నూళ్లు, రయాన్, రంగులు, తెమికల్సుపై ఎక్సయిజు సుంకాన్ని తీసివేయాలని కోరారు.

బలిమెల ప్రాజెక్టువల్ల నష్టపడే కుటుంబాలు

పునరావాసం వివరాలు: ఒరిస్సామంత్రి ప్రకటన

భువనేశ్వర్, మార్చి 10: కోరాపుట్టి జిల్లాలో ఆంధ్ర, ఒరిస్సాలు సంయుక్తంగా నిర్మిస్తున్న బలిమెల జల విద్యుత్ ప్రాజెక్టు వల్ల 2వేం కుటుంబాలు నిరాశ్రయమై పోతాయి. 5వేల ఎకరాల భూమి మునిగి పోతుంది.

ఈ విషయం మంత్రి శ్రీ పి. మల్లిక్ నేడు శాసన సభలో ఈ విషయం శ్రీ గురు నాయక్‌కు తెలియ జేశారు. వీరిలో వేయి కుటుంబాలకు కొత్త భూములలో — దండకారణ్య ప్రాజెక్టు ప్రాంతంలో— పునరావాసం కల్పించ బడుతుందని, 400 కుటుంబాలకు బలిమెల ప్రాజెక్టు క్రిందనే పునరావాసం కల్పిస్తారని తెలిపారు. మరో 400 కుటుంబాలు ఒరిస్సా ఆటవీ సంస్థ పథకం క్రింద ఆశ్రయం పొందగలవని 200 కుటుంబాలు కోరాపుట్టి వద్ద ఏరో—ఇంజన్ ఫాక్టరీ సమీపాన వ్యవసాయక్షేత్రంలో నివాసం ఏర్పరచుకోగలవని అన్నారు.

పాక్ గూఢచారిగా మారిన అబ్దుల్లా యామీనీ కథ

కలకత్తా, మార్చి 10: మొదట్లో కేరళ వాస్తవ్యుడై వుండి, ఆ పిదప పాకిస్తాన్ పౌరుడై, పశ్చిమ పాకిస్తాన్ దిన పత్రిక ఖైబర్ మెయిల్ విలేకరిగా పనిచేసి తుదకు కలకత్తాలో పాకిస్తాన్ గూఢచారిగా ఎలా మారినదీ, అబ్దుల్లా యామినీ నిన్న ఆలిపూర్ మేజిస్ట్రేటు కోర్టులో చెల్లడించాడు. ఇతని వయస్సు 38 సంవత్సరాలు. పశ్చిమ బెంగాల్ భద్రతా చట్టం క్రింద నమోదయిన కేసులో ప్రాసిక్యూషన్ సాక్షిగా ఇతను ఇలా వివరించాడు.

1948లో నా రిపోర్టరు ఉద్యోగానికి రాజీనామా నిచ్చి పెషావరులోనే 1957 వరకు వుండే వాడిని. ఆ పిదప తూర్పు పాకిస్తాన్‌కు వెళ్ళాను. ఖుల్నావద్ద నా డబ్బు దొంగకో బడింది. భారత్‌కు కాలి నడకన బయలుదేరగా జెస్సూరు వద్ద తూర్పు పాకిస్తాన్ పోలీసులు అరెస్టు చేశారు. జైలులో వుండగా పోలీసులు నన్ను రహస్య సమాచార సేకరణ పనిపై విడిచిపెట్టారు. అడ్వకేటు హుస్సేన్, కైపీస్టు ముఖర్జీలకు పరిచయం చేసుకునేందుకు కొన్ని గుర్తులు గల పదాలు యిచ్చారు. కలకత్తా వచ్చి ఆ యిద్దరినీ కలుసుకున్నాను. పిదప కొన్నాళ్ళకు హుస్సేన్ ఆదేశం ప్రకారం కొందరు వ్యక్తులకు కొన్ని స్థలాలలో కొన్ని కవర్లు యిచ్చేవాడిని. ప్రతి కవరుకు నాకు రు 5. లు ముఖర్జీ యిచ్చేవాడు నేను ఏం చేసేదీ ఎవరికీ చెప్ప వద్దని హుస్సేన్ ఆదేశించాడు. కొన్నాళ్ళకు ఈ పని నేను చేయనన్నాను. 1962 నవంబరు 20న అరెస్టయాను."

ఈ కేసులో షేక్ ఫర్జాద్ హుస్సేన్, కైపీస్టు కృష్ణదాస్, ముఖర్జీల వివారణ సాగుతున్నది. యామినీ విరుదే తన నేరం అంగీకరించాడు. రెండేండ్ల కఠిన శిక్ష విధించ బడింది.

న్యూజిలెండులో డిసిమల్ కరెన్సీ

1967 నుంచీ అమలు

వాషింగ్టన్, మార్చి 11: 1967 నుంచి న్యూజిలాండులో డిసిమల్ పారెన్సీ పద్ధతి ప్రవేశపెడతారు.

అప్పుడు అక్కడ డబ్బుకు, డాలర్, పౌండు అన్న పేర్లు అమలోకి వస్తాయి.

టోరీ పార్టీలో తిరుగుబాటు

లండన్, మార్చి 11: బ్రిటిష్ పార్లమెంటులో ప్రధాని సర్ హ్యూమ్ ప్రభుత్వంపై టోరీల తిరుగుబాటు ప్రారంభమైంది. చిల్లర ధరలబిల్లు ప్రతిపాదనపై జరిగినవోటింగులో 20 మంది టోరీ సభ్యులు వ్యతిరేకంగా టు చేశారు. ఇంకో 20 మంది తటస్థంగా ఉన్నారు.

ఈ ప్రతిపాదనను కార్మిక పక్షం తీవ్రంగా విమర్శించింది. వోటింగులో ఈ పక్షం సభ్యులుకూడా తటస్థంగా ఉన్నారు.

విశాఖ రేవు అభివృద్ధి కృషిలో మాంద్యం

—జపాన్ సాంకేతిక సర్వేబృందం రాక

(స్వకీయ విశేషం)

విశాఖపట్నం, మార్చి 11: విశాఖపట్నం రేవు అభివృద్ధి విషయంలోను, ఓడలకు ఇనుపఖనిజం ఎగుమతి చేయడంలోను, మేకానికల్ యూనిట్లను ఏర్పాటు చేయడంలోను, దండకారణ్య-బస్తర్ కిరుబురు రైల్వేమార్గాల నిర్మాణం విషయంలోను ఎంతవరకు పనిజరిగిందీ పరిశీలించే నిమిత్తము జపాన్ సాంకేతిక సర్వేబృందమువారు మొన్న ఇక్కడి వచ్చారు.

జపాన్ ఉక్కుమిల్లులకు ఇనుపఖనిజము సరఫరా చేసేందుకు భారత ప్రభుత్వము రెండు ఒప్పందాలు చేసుకున్నది. ఒక ఒప్పందం ప్రకారం 1964 ఏప్రిల్‌నుండి ఇనుప ఖనిజాన్ని ఎగుమతి చేయవలసి వున్నది. రెండవ ఒప్పందం ప్రకారము 1966 నుంచి ఇనుప ఖనిజం సరఫరా చేయవలసి వున్నది.

ఇనుప ఖనిజము సరఫరా చేసేందుకు తగిన వసతులు కల్పించే దృష్ట్యా విశాఖ రేవు అభివృద్ధి పని అనుకున్న ప్రకారం జరుగలేదనీ, జపాన్ నిర్మించుకున్న పెద్ద ఓడలు రేవులోకి వచ్చేందుకు, వాటికి పరుకు ఎత్తడానికి వీలుగా మార్షలింగ్‌యార్డు వార్ఫులను నిర్మించేందుకు, రేవులోకి ఓడలు వచ్చే కాలువను లోతు చేయడానికి వెడల్పుచేయడానికి కనీసము ఒక సంవత్సరానికిపైగా పడుతుందని జపాన్ సర్వేబృందం ప్రతినిధి ఒకరు అన్నారు. విశాఖ రేవునుండి ఇక్కడి ఖనిజాన్ని తీసుకపోయేందుకు జపాన్ పెద్దఓడలను నిర్మించుకొని సిద్ధంగా పెట్టుకొన్నదనీ, జపాన్‌కు యిష్టము లేకపోయినప్పటికీ, కనీసము విశాఖ రేవు అభివృద్ధి పనులు పూర్తి అయ్యేవరకైనా ఇతర దేశాలవారు ఇనుప ఖనిజం తెచ్చుకునేందుకు గల అవకాశాలను పరిశీలించడం తప్పని సరిఅయినదని జపాన్ బృందం ప్రతినిధి అన్నారు.

ఖైలదిల్ల, కిరుబురు గనులనుండి విశాఖ రేవుకు నూతన రైలుమార్గాల నిర్మాణంజరుగుతున్నది. ఈ రైలుమార్గాల నిర్మాణంలో ఆలస్యం జరిగింది.

ఏదో ఒక కారణంచేత, విశాఖ రేవులో అభివృద్ధిపని చాలాకాలంగా చాలా మందకొడిగా జరుగుతున్నది.

వాడకపుదారుల సహకార విక్రయశాలలు

రాష్ట్రసమాఖ్యల ఏర్పాటుకు అఖిలభారతగోష్ఠి సిఫార్సు

జలంధర్, మార్చి 10: వినియోగదారుల సహకార విక్రయ శాలల రాష్ట్ర సమాఖ్యలు నెలకొంటే బేరసారాలకు, అంతర్ సహకార సంబంధాల సృష్టికి, దోహదమివ్వగలవని అఖిల భారత సహకార వినియోగదారుల విక్రయ శాలల గోష్ఠి సిఫార్సు చేసింది. ఈ సమాఖ్యలు పెద్ద ఎత్తున కొనుగోలు చేయగలగడమే గాక ఉత్పత్తి దారులతో సంప్రదించి మరింత లాభాలను తెచ్చుకోగలవని అభిప్రాయ పడింది.

ఇంద సహకార శాఖ ఏర్పాటుచేసిన ఈ గోష్ఠికి అధికార, అనధికార, ప్రతినిధులు హాజరైనారు. పంటల సమయంలోనే ఈ విక్రయ శాలలు పెద్ద ఎత్తున ఆహార ధాన్యాధాన్యాలను దుంపలను, కొనుగోలు చేయాలని ప్రతినిధులు భావించారు. స్టేట్‌బ్యాంకు వీటికి తగు బుణ సౌకర్యాలు కలిగించాలని సూచించారు. క్రమంగా ఈ సహకార వ్యవస్థను వాడకపు వస్తువుల ఉత్పత్తికి కూడా వర్తింపజేయాలని కోరారు.

స్వీడన్, డెన్మార్కు, ఇంగ్లండ్ దేశాల నిపుణుల సహాయంతో బొంబాయిలో వినియోగదారుల వ్యాపారానికి సంబంధించిన సంస్థ ఏర్పాటు కాగల దని గోష్ఠిలో ప్రకటించబడింది. ఇందులో మేనేజర్ శిక్షణ ఇవ్వబడుతుంది.





పెద్ద కోర్కెలు

బడిలో చేరిన మొదటి సంవత్సరములోనే ఈ పిల్లవాడు ఎన్నో పెద్ద కోర్కెలు పెట్టుకొన్నారు. చూస్తూండగా కాలము గడిచిపోయి ఆ పిల్లవాడు కాలేజీ చదువులకు వెడతాడు.

మీ పిల్లలు కాలేజీ చదువులకు వచ్చేసరికి వాళ్లకు చదువు చెప్పించడానికి మీరు డబ్బు జాగర్త పెడ్తారా? వాళ్ల కాలేజీ చదువులకై డబ్బు కూడ పెట్టడము ఎంత త్వరగా మొదలుపెడితే అంత మంచిది.

నేడే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో కాతా ప్రారంభించండి. ఆదాయమవుతుంది. ఈ బ్యాంకులో మీకు అవిలంబ్య మర్యాద, సహాయకరమైన సేవలు లభిస్తాయి.

ది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
భారతదేశపు ప్రముఖ బ్యాంకు

TEL. SISTA'S-SB-76A

Printed and Published for Nageswara Rao Estates(Private) Ltd., by S. Radha Krishna, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Acting Editor: P. SriRamulu. Phone: Madras 22244 & 21747. Hyderabad: 42703.